జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 03 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 87 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:44 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

**పోస్టాఫీసులు, ఆర్‌బిఐ శాఖల్లో మార్పు**
**ఆర్‌బిఐ కీలక ప్రకటన**

ముంబై,జూన్2(ప్రజాజ్యోతి): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది.

మిగతా1 2లో..

## 11న వస్తా..

**5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను**
**11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్**

హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని

మిగతా 2లో..



## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా
# వేడుకలు

- దేశవిదేశాల్లో తెలంగాణ వేడుకలు
- అసెంబ్లీలో జెండా ఆవిష్కరించిన స్పీకర్
- గన్‌పార్క్ వద్ద సిఎం రేవంత్ నివాళి
- శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని
- అమిత్ షా, చంద్రబాబు



హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మండలి ఆవరణలో జాతీయ పతాకాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, కోదండరాం తదితరులు పాల్గొన్నారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇకపోతే దేశవిదేశాల్లోనూ తెలంగాణ అవరతరణ వేడులు వైభవంగా జరిపారు. పలు దేశాల్లో ఎన్నారైలు వేడుకలు నిర్వహించారు. న్యూజిలాండ్ దేశంలోని ఆక్లాండ్‌లో ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్రావ్రతరణ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూజిలాండ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో తెలంగాణ కుటు-ంబాల వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇండియన్ కాన్సులేట్ జనరల్ మోహన్‌కుమార్ సేథి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రవాస తెలంగాణ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అమర వీరుల కుటుంబాలకు నివాళులర్పించిన అనంతరం వేడుకలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ విశిష్టత, కళలు, సంప్రదాయాలు తదితర అంశాలపై ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. న్యూజిలాండ్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు కోదూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు- దేశంలో జరిగిన చారిత్రాత్మక

మిగతా 12 లో..



## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

మూసీ పునరుజ్జీవనకు అధిక ప్రాధాన్యం

### కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
### జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్

హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): కితాక్యూషు నగరం ఎకోటౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ-కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్-కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ-కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా 2 లో..

## వైమానిక రవాణా పరిశ్రమలో
# భారత్ కీలక పాత్ర

**వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం**

**గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు**

**అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ**

న్యూఢిల్లీ,జూన్2(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

మిగతా 2 లో..



## నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా

త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ,జూన్2(ప్రజాజ్యోతి): నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని, అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి తీసుకోబడింది. అయితే, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకు

మిగతా 12 లో..



## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

### భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

జనగామ,జూన్2(ప్రజాజ్యోతి): ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో -ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

**పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ**

హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ

మిగతా 12 లో..

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

**హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్**

హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా

మిగతా 12 లో..

## అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో రేవంత్ అగ్రగామి

**మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు**

**రుజువు చేస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా**

**ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది**

తెలంగాణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్‌రావు సవాల్



హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ

మిగతా 12 లో..

# సంపాదకీయం

## విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండెల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువుకోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం.




# ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు- చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఎప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు- ఆయన తెలిపారు. ఎకో-టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు-తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే, తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. మా విద్యార్థులు జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ- ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. మీ నగరం చూపిన నాయకత్వం అభినందనీయం. కిటాక్యూషు అభివృద్ధి నమూనా, తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మన స్నేహం సుదీర్ఘంగా, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి..

42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.




## 11న వస్తా..

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది. ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

మొదటిపేజీ తరువాయి..

ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది. 2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడుతున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ ప్రక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవడానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది. ఇంకా తమ వద్ద ఈ నోట్లు ఉన్నవారు వీలైనంత త్వరగా వాటిని సరైన మార్గంలో మార్చుకోవాలని సూచించింది. నగదు పరిమితిని నియంత్రించేందుకు, నల్లధనం నిలుపుదల, క్లీన్స్ నోట్ల పాలసీ అమలు వంటి కారణాలతో 2023లో రూ.2 వేల నోట్లు- మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇవి చెలామణిలో ఉండకుండానే క్రమంగా బ్యాంకులు తిరిగి స్వీకరిస్తున్నాయి. ఆర్బీఐ ఈ ప్రక్రియపై స్పష్టతనిచ్చిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఆలస్యం చేయకుండా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో నియంత పాలన

గుంటూరు,జూన్2( ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిమండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్ట్‌లు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటు-వంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్దం చేయడం, దానికి అనుగుణంగా అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణమాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు- వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు- కలిగిస్తాయన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ- వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటు-వంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్‌ను సిద్దం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటు-వంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, న్యాయస్థానాలు చేసే విచారణను, నేర నిర్ధారణను, శిక్షను కూడా తామే అమలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇక న్యాయ వ్యవస్థ ఎందుకు ఉన్నట్లు మొత్తం రాజకీయ నాయకత్వం ఇచ్చిన దన్నుతో పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర సీఎం, ఆయన కుమారుడు స్వయంగా రెడ్‌బుక్ పాలనను సాగిస్తున్నామని బహిరంగంగా ప్రకటించి, దాని ప్రకారం పనిచేసిన వారికే రివార్డులు ఉంటాయని చెప్పడం వల్లే ఇటు-వంటి దారుణమైన పరిణామాలు జరుగుతున్నాయి. దీనినే కొనసాగితే సమాజంలో అరాచకం ప్రబలుతుంది. సామాన్యుడు బతకడమే కష్టమవుతుందన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. దానిపై ఇద్దరు ఎమ్మెల్సీలు, కాకాణి కుమార్తె జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెడితే వారిపైన కూడా కేసులు పెట్టడం చూస్తుంటే, ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటు-వంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టు-ముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని తయారు చేసుకుంటు-న్నారు. తాము చెప్పినట్లు- వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో హరికృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తన కుమారుడిని చూపించమంటే, అసలు మా ఆధీనంలోనే లేడని పోలీసులు జవాబు చెప్పారు. స్టేషన్ వద్ద నుంచి వెళ్ళకపోతే హరికృష్ణ కుటుంబ సభ్యులపైనే కేసులు పెడతామని పోలీసులు బెదిరించారు. హరికృష్ణపై ఏకంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ వద్ద తనను హింసించారని చెబితే ఆయనను ఆసుపత్రికి పంపారు. ఆ ఆసుపత్రిలోని వైద్యాధికారులను పోలీసులకు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలంటూ ఒత్తిళ్లు వస్తున్నాయి. హరికృష్ణ నడవలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటి వరకు హరికృష్ణను కలిసేందుకు ఆయన తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు కనీసం ములాఖత్ కూడా ఇవ్వకుండా కక్షసాధిస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిని వదిలేసి, ఎవరిమీద ఫిర్యాదు ఇచ్చారో వారితోనే ఫిర్యాదు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. పులివెందులలో వైఎస్సార్‌సీపీ వారిపై ఇలాగే హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వెన్నుపోటు- దినం(÷ఎౌషషష ఉశప) పేరుతో శాంతియుతంగా నిరసనలు చేపడతామంటే ఈ ప్రభుత్వం భయపడుతోంది. వాటికి అనుమతులు ఇవ్వకూడదని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చంద్రబాబు ఏడాది దుష్ట పాలనకు ప్రజల నుంచి వ్యక్తమయ్యే నిరసనలను అడ్డుకోలేరని సజ్జల స్పష్టం చేశారు.



## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

### అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట,జూన్2(ప్రజాజ్యోతి): బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ- ఏర్పాటు- చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ- అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు- చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు-న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



**LOSS OF PASSPORT**

I, **KADAM KALAVATHI W/O KADAM SHIVAJI** aged 87 Years R/O H. No. 3-4, Shanthapoor (V), Mandal Gudihathnoor, Dist. Adilabad 504308. Lost my original Passport No. S5050516 during travel on 31-10-2024 from my house Sri Sai residency dasnapur, Adilabad.

**DECLARANT.**
**KADAM KALAVATHI**
**W/O KADAM SHIVAJI**

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్2, (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూలమొక్కలు అందించి ఘనస్వాగతం పలికారు ఈ సందర్భంగా చెర్మన్ పోలీసులు గౌరవ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్ కమిషన్ ఛైర్మెన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్మల్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండేళ్లునిండాయని, ఈవిశిష్టసందర్భంలో వేడుకలకు విచ్చేసిన జిల్లాప్రజలకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపేరు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపథకం వంటి పథకాల ద్వారా అరులైన లబ్దిదారులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తోందని జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆతర్వాత విద్యారులకు బహుమతులను అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకరంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు. నిర్మల్ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఛైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేకు కత్తిరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలుచేపడుతున్నామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో కళాజాత ప్రదర్శనల ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు, ఎస్సి, ఎస్టి అట్రాసిటి, బాలల చట్టాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ




జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా కళాశాలలు, విద్యాసంస్థలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల వివరాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఖానాపూర్ మండలంలో ప్రారంభమైన భూభారతి గ్రామాల వారిగా కార్యక్రమాలు




**వెల్లడించిన ఎమ్మార్వో సుజాత**

**ఖానాపూర్ జూన్ 2 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభం కానున్న భూభారతి కార్యక్రమాలు ఖానాపూర్ మండలంలోని గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ సుజాత తెలిపారు మంగళవారం నుంచి ప్రారంభం కానున్న దాంట్లో మండలంలోని గ్రామాలు తేదీలను దానికి సంబంధించిన అధికారులను వెల్లడించారు ఈనెల 3 మంగళవారం నుంచి 17దాకా నిర్వహిస్తున్నట్లు తెలిపారు రెండు టీములుగా విభజించి సీనియర్ అసిస్టెంట్ సి సబిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ వన్ జె.నగేష్ ఆధ్వర్యంలో సమీర్ షహనాజ్ జ్యోతి పోషన్న నవీన్ సాయన్న కాగా టీంటూలో సుజాత ఎమ్మార్వో సత్యనారా యణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ టు ఆధ్వర్యంలో శ్రీనివాస్ రజిత లక్ష్మీ భూలక్ష్మి గంగన్న లచ్చన్న లుగా చేసామన్నారు మొదటి రోజు జూన్ 3 మంగళవారం బాదనకుర్తి,సింగాపూర్ గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామపంచాయతీ భవనాలలో నిర్వహిస్తామన్నారు. 4న ఇక్బాల్ పూర్ పాత ఎల్లాపూర్ 5న మస్కాపూర్, రాజు రా 6న దిల్వార్ పూర్, మందపల్లి 9న ఎర్వచింతల్,సూర్జా పూర్ 10న బావా పూర్ (ఆర్) గ్రామపంచాయతీ భవనంలో ఖానాపూర్ టౌన్ ఎమ్మార్వో కార్యాలయంలో 11న సత్తనపల్లి గ్రామపంచాయతీ భవనంలో తిమ్మాపూర్ టౌన్ ఎమ్మార్వో కార్యాలయంలో 12 కొత్తపేట గంగాయిపేట్ 13 తర్లపాడు 16 బీర్ నంది 17 బావా పూర్ (కే)లోని పంచాయతీ భవనాల్లో భూభారతి కార్యక్రమాలు ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడతాయని తాసిల్దార్ సుజాత వివరించారు రైతులు ఈ అవకాశాన్ని సతివేగం చేసుకోవాలని కోరారు.

# ఖానాపూర్ సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి నిరసనగ

**వినతి పత్రం సమర్పించిన బిజెపిపార్టీ శ్రేణులు**



**ఖానాపూర్ జూన్ 2(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ప్రాంతంలో సమస్యలు పలు అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే గత 11 ఏళ్లుగా పెండింగ్లో ఉండడాన్ని నిరసిస్తూ సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి బిజెపి పార్టీ శ్రేణులు నిరసన తెలియ చేశారు ఈ సందర్భంగా వినతి పత్రంలో తెలంగాణలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సంవత్సరం గడిచిపోయి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు ఇందులో పట్టణంలోని రోడ్డు వెడల్పు ఖానాపూర్ లో నిర్మాణంలో ఆగిపోయిన మార్కెట్ వెజిటేబుల్ సముదాయం హామీ ఇచ్చిన రెవెన్యూ డివిజన్ శిథిలమైన తాసిల్దార్ కార్యాలయం నిర్మాణంలో జాప్యం ఇప్పటికీ ఖానాపూర్ పాత తాలూకాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం సంవత్సరాలు గడిచిన పశువుల ఆస్పత్రి నిర్మాణంలో జాప్యం పట్టణంలోని తర్లపాడుమీదుగా వెళ్ళే మంచిర్యాల్ రూట్ లో గల రెక్కొని వాగు బ్రిడ్జ్ ఖానాపూర్ పట్టణంలోని 22 గ్రామాలను కలిపే అంబేద్కర్ నగర్ మీదుగా దిలావర్పూర్ శివ వారిలో గల రేన్ కొని వాగు బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం వల్ల అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని బిజెపి శ్రేణులు ఆరోపించారు ఇటీవల మంజూరైన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలు ఈ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలన్నారు తాము నిరసించి అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతి పత్రంలోని సమస్యలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ ఇంచార్జ్ అంకం మహేందర్ రవీందర్ రెడ్డి కొండవేని రమేష్ జెట్టి సురేందర్ బొందిగళ్ల సుమంత్ పుప్పాల పవన్ బొందిగళ్ల మహేష్ బిజెపి మండల పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ కీర్తి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# అడవి దారిన ఉట్నూర్ నుంచి తాను ఒక్కడై సామాన్యుడిగా బయలెల్లి

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న
- ఆదివాసి అడవి పోరు బిడ్డ ఎమ్మెల్యే బొజ్జు పటేల్
- పార్టీ, పోలీస్ శ్రేణుల్లో ఆందోళనలు

**ఖానాపూర్ జూన్ 2 (ప్రజా జ్యోతి) :** తాను అనుకున్నదే తడవుగా పట్టుబట్టి కష్టమైనా నష్టమైనా ధైర్యంగా ముందుకెళ్లడం తనదైన శైలిగా ఎంచుకున్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ ఆదివాసి అడవి పోరు బిడ్డ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సోమవారం 2న జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తాను ఒక్కడిగా పాల్గొని ఆశ్చర్య చెకితులను చేశారు దీనికి పార్టీ శ్రేణుల్లో స్థానిక పోలీసుల్లో భయాందోళనలు కలిగాయి. అడవి దారిన ఉట్నూర్ నుంచి సుమారు 70 కిలోమీటర్లు బయలుదేరి వచ్చి ఖానాపూర్ నియోజకవర్గ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో అనుకున్న రీతిలో త్రివర్ణ పతాకాన్ని ఉదయంఎగరవేసిన ఘనత చాటుకున్నారు ఆదివారం నియోజకవర్గంలోని తన పర్యటన ముందస్తు సమాచారాన్ని పిఎస్ ల ద్వారా వాట్సాప్ లలో తెలియజేశారు ఒడిషా రాష్ట్రం తో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఆదివారం అర్ధ రాత్రి ఉట్నూర్ చేరుకొని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉదయం 5:30 గంటలకే రెడీ అయి ఖానాపూర్ క్యాంప్ ఆఫీస్ కార్యక్రమాన్ని ముగించుకుందామన్న దిశలో ఉన్న తన అంతరంగిక సిబ్బంది సమయ పాలన పాటించని దృశ్య తానే కారులో సెక్యూరిటీ లేకుండా డ్రైవర్ లేకుండా ఒక్కడే ఉట్నూరు నుంచి ఖానాపూర్ విచ్చేశారు ఇక్కడి పార్టీ కార్యకర్తలకు నాయకులకు తెలిపిన ప్రకారం సరిగ్గా 7:00కే వచ్చి 8 గంటల లోపు జెండా ఎగరవేసేశారు అయితే తాను ఒక్కడే వచ్చాడు అన్న విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఎస్ కార్డుతో పాటు సెక్యూరిటీని ఏర్పాటు చేసి ఉట్నూర్ తిరుగుప్రయాణంలో పంపించినట్లు తెలిసింది ఎమ్మెల్యే ముందస్తు సమాచారం తెలిసి ఉన్న సరైన విధంగా స్పందించకపోవడంతో క్రమశిక్షణకు భంగం వాటిల్లకుండా కార్యక్రమాన్ని సంపూర్ణంగా చేసుకునే దిశలో సాహసంతో ఎమ్మెల్యే ఒంటరిగా ప్రయాణించిన, శాంతి భద్రతల దృశ్య పోలీస్ శాఖతో పాటు ఇతరత్రా అధికార బృందం పార్టీ నాయకులు తదితరులు అవాక్కయ్యారు మొదలే అటవీ ప్రాంతం ఏదైనా జరగరాని ప్రమాద సంఘటన జరిగితే నియోజకవర్గ పరిధిలోని పోలీస్ శాఖకు చెడు పేరు వచ్చేదని పరిశీలకులు భావిస్తున్నారు

# గోవుల అక్రమ రవాణా నివారణకు చెక్ పోస్టు ఏర్పాటు

- ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోనీ సారంగాపూర్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు అయిన రామ్ సింగ్ తండా వద్ద గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన చెక్ పోస్టును జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది. ఎస్పీ చెక్ పోస్ట్ లో గల సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూనిర్మల్ జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది. 24%ని%7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# అంగన్వాడి టీచర్స్ హెల్పర్లకు బెనిఫిట్స్ ప్రకటించడం పట్ల సీఎం మంత్రి ఎమ్మెల్యేల చిత్రపటానికి పాలాభిషేకం




**ఖానాపూర్ జూన్ 2(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవి విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంచడంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ టీచర్లు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టీఎన్జీవో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దశల వారీగా తాము చేసిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవడం హర్షణీయమన్నారు. అంగన్వాడీ టీచర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.లక్ష నుంచి 2లక్షలకు, హెల్పర్లకు రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ, నాయకులు వరలక్ష్మి, మంగమ్మ, చందురాణి, సరోజ, ఆర్. విజయలక్ష్మి, పుష్ప, సరళ, గీతారాణి, చంద్రకళ, నర్మద తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుక




**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 02 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం ఖిరిడి గ్రామపంచాయతీలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించినా పంచాయితీ కార్యదర్శి జ్యోతి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సెండే రాజ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సండే వాసు సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సెడ్మకే అంబారావు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భైరగోని సతీష్ గౌడ్ మరియు పంచాయతీ సిబ్బంది దుర్గం ఆనంద్ వట్లూరి సుభాష్ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ హెల్త్ వర్కర్ మరియు దుర్గం శంకర్ ప్రజలు పాల్గొన్నారు.

## ఖానాపూర్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 2(ప్రజాజ్యోతి) :** ఎన్నో పోరాటాలు ఎన్నో బలిదానాలు ఎన్నో ఆత్మ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లో నియోజకవర్గ ప్రథమ పౌరుడు ఎమ్మెల్యే వెడమ్మా బొజ్జు పటేల్ ఖానాపూర్ పట్టణంలో గల క్యాంపు కార్యాలయంలో ఉదయం మొట్టమొదట జాతీయ జెండాను జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా పలువురు త్యాగాలను తన ప్రసంగంలో ప్రస్తావించారు ఇదే ధర్మిలా ఖానాపూర్ తాసిల్, పోలీస్ స్టేషన్ ఎంపీడీవో మున్సిపల్ విద్యా వనరుల తో పాటు గ్రామ గ్రామాన ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు వివిధ రాజకీయ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీలు యువజన సంఘాలు స్వచ్ఛంద సేవా సంస్థలు త్రివర్ణ పథకాన్ని ఎగరవే సి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## బక్రీద్ పండగకు ఈద్గాహ్‌లో పారిష్యుద్ధ్య పనులు



**ఖానాపూర్ జూన్ 2(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ఈద్గాల్‌లో సోమవారం రానున్న ముస్లిం సోదరుల పవిత్రబక్రీద్ పండగ సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ సిబ్బంది. పారిష్యుద్ధ్య పనులు చేపట్టారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,జామ మస్జిద్ అధ్యక్షుడు జహీర్ అహ్మద్, మైనార్టీ నాయకులు షబ్బీర్ పాష, సలీం ఖాన్,షౌకత్ పాషా,ఏజిపి అసిఫ్ అలీ,జామ మస్జిద్ ఉపాధ్యక్షుడు ముషీర్,జియా, మున్సిపల్ అధికారి సురేందర్, మున్సిపల్ జవాన్ శంకర్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 2 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో మండల్ తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన తహసిల్దార్ కే.శ్యాంసుందర్ ఎన్నో పోరాటాలు ఎన్నో బలిదానాలు ఎన్నో ఆత్మ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా. బజారత్నూర్ మండలం లో గల ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా పలువురు త్యాగాలను తన ప్రసంగంలో ప్రస్తావించారు. మున్సిపల్ విద్యా వనరుల తో పాటు గ్రామ గ్రామాన ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు వివిధ రాజకీయ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీలు యువజన సంఘాలు స్వచ్ఛంద సేవా సంస్థలు త్రివర్ణ పథకాన్ని ఎగరవే సి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (ప్రజాజ్యోతి) :** సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి, బహుమతులను అందజేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు, కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని, జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే ఈ వేడుకలలో జెడ్పి సీఈవో గోవింద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జాతీయ జెండాను ఆవిష్కరించిన సంకాపురం రాముడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 02: అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతదేశ జాతీయ




జెండాను ఆవిష్కరించిన అయిజ మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు తెలంగాణ కోసం ప్రజలు ఎన్నో పోరాటాలు చేయడంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని. స్వరాష్ట్ర సాధనకోసం 1969 నుండి పోరాటాన్ని ప్రారంభిస్తే 2014లో ఆ కల నెరవేరింది సంకాపురం రాముడు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవి కి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఎంపిక

గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 02: నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి కి తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఏఐసీసీ నియమించడం జరిగింది. గద్వాల్ జిల్లాలోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఉప అధ్యక్షులు



ఆత్మీయ మిత్రులు తదితరులు పాల్గొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యునికి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అర్,తిరుమలేష్,గద్వాల జిల్లా జనరల్ సెక్రెటరీ కే ఎంఎస్ అర్,యేసు, గద్వాల మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

-మాజీ జెడ్పి చైర్మన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత
-మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్

గద్వాల( ప్రజా జ్యోతి) జూన్ 02:
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్





పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మాజీ జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్.మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. సరిత మాట్లాడుతూ,, బానిస సంకెళ్లను నుంచి విముక్తి ప్రసాదించి.60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తెలంగాణ కోసం ఎంతోమంది బలిదానం అవుతుంటే ఆ బలిదానాన్ని చూడలేక చలించి పోయిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం జరిగింది.కెసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేసిబందీలుగా చేసినారు.సోనియా,రాహుల్ గాంధీ సూచనలతో పదేళ్ల కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందిగా వున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి కలిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ల సారధ్యంలో అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,తాలుకా, పట్టణ,ఆయా మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రం కోసం తెలంగాణ గడ్డమీద కొన్ని వందల మంది ప్రాణాలు విడిచినారు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 02: అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలంలో ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్ రాధిక హాస్పిటల్స్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. డాక్టర్ రాధిక మాట్లాడుతూ..ఈ తెలంగాణ రాష్ట్రం రావడానికి ఈ తెలంగాణ ప్రజలు రక్తదాన బలి రావడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తెలంగాణ రాష్ట్రం అంతా సులువుగా రాలేదు ఎందరో మహానుభావులు తెలంగాణ గడ్డ మీద ఉన్న ప్రజ లు ప్రాణాలు కోల్పోవడంతో ఈరోజు మన తెలంగాణలో మనము మన నీళ్లు మన నియామకాలు మన నిధులు అని మనము ఉన్నామంటే తెలంగాణ రాష్ట్రంలో అమరులైనటువంటి వారికి మేమంతా కూడా నివాళులర్పిస్తున్నామని మాట్లాడడం జరుగుతుంది.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది బలి కావడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది
### తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానమైన అమరవీరులకు నివాళులర్పించిన కమాండెంట్ ఎం జయరాజ్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 02: జోగులాంబ గద్వాల్ జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో 10వ బెటాలియన్ బీచుపల్లిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఇంచార్జ్ కమాండెంట్ ఎం. జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమాండెంట్ ఎం, జయరాజు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరి కొన్ని జిల్లాలను కలుపుతూ 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు అయింది ఈ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణ కు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వల్ల అసంతృప్తి చెందిన తెలంగాణ వాదులు 1960 దశకం నుండి నీళ్ళు,నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ తొలి దశ ఉద్యమాన్ని ప్రారంభించారు. అప్పటినుంచి 2014 జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు ఎంతోమంది విద్యార్థులు, ఉ ద్యమకారులు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగింది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన ఎంతోమంది విద్యార్థులకు ఘన నివాళులను అర్పించీ తెలంగాణ అమరవీరులకు స్మరించుకోవడం జరిగింది. కమాండెంట్ సిబ్బంది అందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతు,ఎన్నో త్యాగాలు,పోరాటాల తరువాత సాధించుకున్న తెలంగాణను, బంగారు తెలంగాణగా మార్చుకోవడానికి మన వంతు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ సాధనకై తమ ప్రాణం సైతం త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు తెలియజేస్తు సిబ్బంది పిల్లలకు మిఠాయి పంపిణీతో కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ పాణి,శ్రీనివాస్,అర్ ఐ లు రాజేశం,ఆదినారాయణ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## గద్వాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

### అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల జాతీయజెండును ఆవిష్కరించిన బాసు హనుమంతు నాయుడు
### కెసిఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదు
### కెసిఆర్ త్యాగం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 02: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి మహాత్మా గాంధీ,ప్రొఫెసర్ జయశంకర్,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి,నివాళులర్పించారు. బాసు హనుమంతు నాయుడు జాతీయ జెండాను ఎగరవేశారు బాసు హనుమంతు నాయూడు మాట్లాడుతూ..నీళ్లు,నిధులు,నియామకాలన్న స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందని,అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగించారని,ప్రతి ఊరిలో హనుమాన్ ఆలయం ఉన్నట్లే ప్రతి ఇంటికీ కేసీఆర్ పథకాలు అందాయి అని గుర్తు చేశారు. రాష్ట్రం గత కెసిఆర్ ప్రభుత్వంలో దేశంలో అద్భుతాలు సాధించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని,దీనంతటికీ కేసీఆర్ సుపరిపాలనే కారణమని అన్నారు. ఈ





కార్యక్రమంలో చక్రధర్ రావు,పటేల్ జనార్దన్ రెడ్డి,అంగడి బసవరాజ్,సోమశేఖర్ రెడ్డి,డి.శేఖర్ నాయుడు,రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,గంజిపేట రాజు,రాజు నాయుడు,రాయపురం వీరేష్,జాంపల్లి భరత్ సింహారెడ్డి,టవర్ ముక్బాల్,కురువ పల్లయ్య,తిరుమలేష్,కృష్ణారెడ్డి, గోవిందు,పూడరు అంజి,అబ్రహం,చిన్న,గంగాధర్, శ్రీనివాసులు, కామేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మల్లు రవి పై అధిష్టానం కి ఫిర్యాదు చేస్తాం

గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 02: గద్వాల జిల్లా ఎన్,ఎస్,యు,ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లాలో పర్యటించిన నాగర్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి,అలంపూర్ బి ఆర్ ఎస్ శాసనసభ్యుడు






విజేయుడును వెంట పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతిసేలా వ్యవహరించడం చాలా బాధాకరం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులుగా గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తే,ఆదివారం బాధ్యతలు స్వీకరించి సోమవారం క్రమశిక్షణ తప్పి జిల్లాలో బి,ఆర్,ఎస్ నాయకులను ప్రోత్సహిస్తూ తిరగడం ఏంటని,అలాగే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓటమి కి బి,ఆర్,ఎస్ నాయకులు చేసిన కుట్రలకు జిల్లాలో కాంగ్రెస్ ఓటమితో కాంగ్రెస్ కార్యకర్తలు కుంగి పోయారు అని,కాంగ్రెస్ నాయకుల ఓటమికి కారణమైన నాయకులతో ములకత్ కావడం ఏంటని అలా కలవడం వల్ల కార్యకర్తల్లో పార్టీ పై విశ్వాసం దెబ్బతింటుంది అని అన్నారు.కొంతమంది బి,ఆర్,ఎస్ పార్టీలో ఉన్న నాయకులు కాంట్రాక్ట్ లు చేసి బిల్లులు రాకపోతే 10% కమిషన్ తీసుకోని కోట్ల రూపాయల బిల్లులు చేయించిన నాయకుడు మల్లు రవి,దానికి సంబందించిన అన్ని ఆధారాలు ఉన్నాయి దీనిపై కూడా అధిష్టానం కు పిర్యాదు చేస్తాం. ఎన్నికల సమయంలో అహర్నిశలు,కష్టపడి పార్టీ కి అభ్యర్థి కి పనిచేస్తే పక్క పార్టీ నాయకులను ప్రోత్సహిస్తాం,నెత్తినపెట్టుకొనిఊరేగుతాం,కార్యకర్తల అగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరిక చేస్తున్నాం.తొందర్లోనే అధిష్టానంకి ఎంపి పై ఫిర్యాదు చేస్తామన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం సామాజిక న్యాయంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్

### రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్ ప్రీతం

వనపర్తి ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం





చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్ ప్రీతం అన్నారు. సోమవారం జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం హాజరయ్యారు. ముఖ్యఅతిథితోపాటు వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ముఖ్యఅతిథి ముందుగా కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా యంత్రాంగం తరుపున ముఖ్య అతిథికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం జయ జయ హే తెలంగాణ గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 ఏళ్ళు నిండాయని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం, గృహాలకు ఉచితంగా విద్యుత్తును అందించే గృహజ్యోతి కల్పించినట్లు తెలిపారు. భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చి రాష్ట్రంలో భూ సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి భారీగా ప్రభుత్వం పెట్టబడులను సాధించిందన్నారు. హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరీమణుల పోటీలను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులకు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్య అతిథితో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి తిలకించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

## ఐఐటి అడ్వాన్స్ లో మెరిసిన పులికల్ విద్యార్థి

### -ఆల్ ఇండియా ర్యాంక్ 3877

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 02: అలంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా



విధులు నిర్వహిస్తున్న పులికల్ గ్రామ వాస్తవ్యులు నరసింహ సార్ కుమారుడు గాండ్ల అనిరుద్ సోమవారం వెలువడిన ఐఐటీ అడ్వాన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంక్ 3877,ఓబీసీ క్యాటగిరి లో 714ర్యాంక్ సాధించినందుకు నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎన్,టి,ఎస్ ఎఫ్,అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్ టిటి యు ప్రెసిడెంట్ బుచన్న,ప్రధాన కార్యదర్శి మేడికొండ ఈశ్వర్ ఉపాధ్యాయులు రాజు,ఈదన్న,రాజు సాగర్,చంద్రశేఖర్, శ్రీనివాసులు,బాలకృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంసందర్భంగా అమరవీరులకు నివాళులు

గద్వాల, జూన్ 2 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ.
ఈరోజునహైదరాబాదుతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవతరణఉత్సవాలుజరుగుతాఇజరుగుతాయని తెలిపారు. మండల స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు అందించడం జరుగుతుంది అని అన్నారు.
దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసిందిఅనిఅన్నారు. ఆప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా... 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందిందనీ అన్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది అని అన్నారు. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో, గువ్వల దీన్నే రంగస్వామి సాయికుమార్ నీలి పల్లిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అమరుడు దేశెట్టి రామచంద్రయ్య జ్ఞాపకార్ధకంగా కళాకారులకు డ్రెస్సులు పంపిణి




కుమారుడు దేశెట్టి ప్రవీణ్ కుమార్



**గూడూరు,జూన్ 02 (ప్రజాజ్యోతి) :** సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు రెడ్యాల గ్రామానికి చెందిన అమరుడైన దేశెట్టి రామచంద్రయ్య జ్ఞాపకార్ధకంగా పాపయ్య పేట,పొనుగోడు, గూడూరు గ్రామాలలో అయన కుమారుడైన టిఎస్ఎస్ కళాకారుడు దేశెట్టి ప్రవీణ్ కుమార్ కళాకారులకు డ్రెస్సులు పంపిణి చేశారు.ఈసందర్భంగా వారి కుమారుడు దేశెట్టి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మా నాన్న చిన్ననాటి నుండి ఎర్రజెండా పట్టుకొని సిపిఐ(ఎంఎల్) పార్టీలో పని చేసుకుంటూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని, భూమిలేని నిరు పేదలకు భూములు పంచారని, దున్నేవాడిదే భూమి అని గలమెత్తి గర్జించారని అన్నారు. మా నాన్న తుది శ్వాస వరకు ఆ ఎర్ర జెండా నీడలోనే పయనిస్తూ అమరుడైనాడని, వారి ఆశయాలను పునికి తెచ్చుకొని వారి కుమారుడు దేశెట్టి ప్రవీణ్ కుమార్ టిఎస్ ఎస్ కళాకారుడు మా నాన్న జనాల గుండెల్లో ఎల్లప్పటికి నిలిచిపోవాలని పాపయ్యపేట, పొనుగోడు,గూడూరు, గ్రామాలలోనే కాకుండా,కొన్ని ప్రాంతాలలో ఉన్న డప్పు కళాబృందాలకు మా నాన్న రామచంద్రయ్య పేరు మీద కళాకారులకు టీ షర్ట్స్,డ్రెస్ కోడ్,ను అందజేశారు.ఈసందర్భంగా కళాకారులు మాట్లాడుతూ వారి ఔన్నత్యాన్ని చాటుతూ కళాకారులు వారి కుమారుడైన దేశెట్టి ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ డప్పు కళాకారులను గుర్తించి మాకు టి షర్ట్స్,డ్రెస్ కోడ్ అను అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారులు బోడ టంగు, కాలెపాక సారంగం,నగరపు నవీన్, నరేష్, బుచ్చిరాజు,సూర్య, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**హసన్ పర్తి, జూన్-02(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు డా .బండి రజినీ కుమార్ హాజరయ్యారు. సీతంపేట క్రాస్ రోడ్డు వద్ద మండల పార్టీ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించగా, గ్రామం లో గ్రామ పార్టీ అధ్యక్షులు నమ్మయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు రవీందర్, హసన్ పర్తి మండల యూత్ నాయకులు మేక భగవాన్ రెడ్డి,ఎల్లాపూర్ మాజీ సర్పంచులు కుమార్, రామకృష్ణ రెడ్డి, మల్లా రెడ్డి పాక్స్ వైస్ చైర్మన్, ఎల్లాపూర్ గ్రామ పార్టీ నాయకులు దోమ శ్రీనివాస్, సీతంపేట మాజీ సర్పంచులు శరత్ కుమార్, జనార్దన్, మాజీ ఎంపీటీసీ రజిత - చేరాలు, మాజీ ఉప సర్పంచ్ భగవాన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, మద్దెల తిరుపతి, గంగిల భాస్కర్ రెడ్డి, రవి, బిళ్ళ రాజు, వీర స్వామి, చిరంజీవి, సోషల్ మీడియా కన్వీనర్ బండారి అశోక్ లు పాల్గొన్నారు.

## ఆర్‌సిబి గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన యువత



**పర్వతగిరి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని చెరువు కొమ్ము తండా కి చెందిన యువకులు విరాట్ కోహ్లీ పై ఉన్న అభిమానంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టీం ఐపిఎల్ 20, 25 ట్రోఫీ గెలవాలని పర్వతాల శివాలయంలో గుడి ప్రధాన అర్చకులు బొల్లోజు హర్షవర్ధన చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 116 కొబ్బరికాయలు కొడతామని పర్వతాల శివునికి మొక్కలు చెల్లించు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ సంతోష్, నితిన్, వెంకన్న, కుమార్, అనిల్, సందీప్, హరీష్, తనుష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**వెంకటాపురం జూన్ 2 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ వేణుగోపాల్,అలాగే వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు చేతుల మీదుగా జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..** మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ముందర ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ చేతులమీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు, బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, బాలసాని వేణు, శ్రీరాముల రమేష్, కాల్వ సుందర్రావు, పిల్లారిసెట్టి మురళి,పర్వతి ప్రకాష్ రావు, మద్దుకూరి ప్రసాద్, జల్లి గంపల కళాధర్, మంచర్ల బిక్షపతి, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న పార్టీ దిమ్మ వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు జాతీయ జెండాను, జిల్లా సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహామూర్తి చేతుల మీదుగా పార్టీ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిడెం రవికుమార్, అధికార ప్రతినిధి దర్రా దామోదర్, మండల ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, వేల్పూరి లక్ష్మీనారాయణ, ముదుంబ శ్రీనివాస్, గొర్ల శ్రీను, మాజీ సర్పంచ్లు పూనెం శ్రీదేవి, సూరిబాబు, నారాయణమ్మ, నాయకులు గద్దం వివేక్, కొప్పుల మల్లయ్య,ఒక్కుల సమ్మయ్య, మల్లేష్,కన్నా రెడ్డి, చిట్టిబాబు మండల మహిళా మాజీ అధ్యక్షురాలు జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి దళారీ వ్యవస్థ నిర్మూలిస్తూనే ప్రజలు సంతోషంగా జీవించగలరు



**ఖానాపురం జూన్ 2 (ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండల కేంద్రంలో అవినీతి నిర్మూలన సంస్థ పోస్టర్ ను సంస్థ వ్యవస్థాపకులు పుల్లూరి కుమారస్వామి విడుదల చేయనైనిధి.ఈ సందర్బంగా మాట్లాడుతూ అవినీతి దళారీ వ్యవస్థ నిర్మూలిస్తేనే సామాన్య ప్రజలు రైతులు సంతోషంగా జీవించగలరు. విద్యావంతులు సైతం ఓటు విలువ, ఓటు శక్తి తెలియక, మనం గుడ్డిగా ఎవరినో గెలిపించటం హష్యాస్పదంగా ఉంది. సర్వతి పుత్రులైన విద్యావంతులు ఎలక్షన్ టైములో ఓటు విలువ ఓటు శక్తి ప్రజలకు తెలియపరిచి దమ్మున్న నాయకులను గెలిపించుకోవాలి. ఓటు విలువ తెలిసిన ప్రతి ఒక్కరు ఎలక్షన్ టైములో ఒక్క నెల రోజులు ఇబ్బందిపడినట్లయితే దమ్మున్న నాయకుని గెలుపుతో ఐదు సంవత్సరాలు ప్రజలు రైతులు సంతోషంగా ఉండగలరు. అధికారుల అవినీతి దళారీల దోపిడీ తగ్గినప్పుడే సమాజానికి మేలు జరగె అవకాశం కలదు. ఏ రంగమైన అభివృద్ధి చెందాలంటే దమ్మున్న నాయకుడు మన ప్రాంతంలో ఉండాలి, గెలిపించుకోవాలి. ఈ కార్యక్రమంలో వెంకట్రాంనర్సయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రకాష్ రావు రామస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి దళారీ వ్యవస్థ నిర్మూలిస్తూనే ప్రజలు సంతోషంగా జీవించగలరు

**ఖానాపురం జూన్ 2 (ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండల కేంద్రంలో అవినీతి నిర్మూలన సంస్థ పోస్టర్ ను సంస్థ వ్యవస్థాపకులు పుల్లూరి కుమారస్వామి విడుదల చేయనైనిధి.ఈ సందర్బంగా మాట్లాడుతూ అవినీతి దళారీ వ్యవస్థ నిర్మూలిస్తేనే సామాన్య ప్రజలు రైతులు సంతోషంగా జీవించగలరు. విద్యావంతులు సైతం ఓటు విలువ, ఓటు శక్తి తెలియక, మనం గుడ్డిగా ఎవరినో గెలిపించటం హష్యాస్పదంగా ఉంది. సర్వతి పుత్రులైన విద్యావంతులు ఎలక్షన్ టైములో ఓటు విలువ ఓటు శక్తి ప్రజలకు తెలియపరిచి దమ్మున్న నాయకులను గెలిపించుకోవాలి. ఓటు విలువ తెలిసిన ప్రతి ఒక్కరు ఎలక్షన్ టైములో ఒక్క నెల రోజులు ఇబ్బందిపడినట్లయితే దమ్మున్న నాయకుని గెలుపుతో ఐదు సంవత్సరాలు ప్రజలు రైతులు సంతోషంగా ఉండగలరు. అధికారుల అవినీతి దళారీల దోపిడీ తగ్గినప్పుడే సమాజానికి మేలు జరగె అవకాశం కలదు. ఏ రంగమైన అభివృద్ధి చెందాలంటే దమ్మున్న నాయకుడు మన ప్రాంతంలో ఉండాలి, గెలిపించుకోవాలి. ఈ కార్యక్రమంలో వెంకట్రాంనర్సయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రకాష్ రావు రామస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కొట్లాటకు విముక్తి కలిగిన రోజు

**– ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుక – డివిజన్ పార్టీ అధ్యక్షులు బీరం రవీందర్ రెడ్డి**



**హసన్ పర్తి, జూన్-02(ప్రజాజ్యోతి) :** నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల తండ్లాటకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కందుకూరి కాంతయ్య నగర్ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం నందు 56వ డివిజన్ అధ్యక్షుడు భీరం రవీందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం డివిజన్ అధ్యక్షుడు భీరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కొట్లాటకు,నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు. సుదీర్ఘకాల స్వప్నం సాకారమైన సుదినం నేడు.సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి,ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి. వారికి జోహార్లు.రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ,మాజీ %జుఖ్బు% డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్, టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్, 56 వ డివిజన్ కాంగ్రేస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కందుకూరి రజినీకాంత్, హనుమకొండ జిల్లా కల్లు గీత విభాగం ఛైర్మెన్ బొమ్మ చంద్రమౌళి గౌడ్,మీసాల రమేష్, తుపాకుల దశరథం, కందుకూరి ఎలందర్, గూడెం రమేష్ మాజీ డివిజన్ అధ్యక్షులు గిన్నా.


## గ్రంథాలయ చైర్మన్ పదవిలో ఆదివాసులని నియమించాలి

**– జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్**



**వెంకటాపురం జూన్ 02 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఆదివాసీలకే ఇవ్వాలని గొండ్వాన సంక్షేమపరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి, నాయకులకు ఆదివాసులు ఓట్ల సమయంలో మాత్రమే గుర్తుకు వస్తారు తప్ప పదవులలో నియమించేటప్పుడు ఎందుకు గుర్తురారని ఆయన ప్రశ్నించారు.పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడానికి ఒక్కఆదివాసీ కనబడటం లేదా అని నిలదీశారు.ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా గత బారాస ప్రభుత్వంలో లంబాడి వర్గంకు చెందిన గోవింద్ నాయక్ నియమిస్తే,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ లంబాడి వర్గానికి చెందిన బానోత్ రవిచందర్ కి ఇవ్వడం ఎంతవరకు సమన్యాసం అని అన్నారు.గ్రంథాలయం చైర్మన్ పదవి కనీసం డిగ్రీ కూడా పూర్తి చెయ్యని వారికి ఇవ్వటం విడ్డూరం అని అన్నారు.లంబాడి వర్గనికి చెందిన వారు చైర్మన్ గా ఉంటే ఆదివాసీ ప్రాంతం అభివృద్ధి కాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే మొదటి స్థానం ములుగు అవుతుందని హెచ్చరించారు

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయపర్తి, జూన్ 02, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ. నెరవేరిన రోజు స్వపరిపాలనతో బంగారు తెలంగాణకు పునాది పడిన రోజుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురావేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి %ఆజ్బుఐ% చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్ మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఐనవోలు దేవస్థాన మాజీ డైరెక్టర్ చిన్నల ఉప్పలయ్య, పీ. ఏ.సి.ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మండల పార్టీ నాయకులు ఆనంతుల కృష్ణ రెడ్డి, కంది ప్రభాకర్, సంకినేని ఎల్లస్వామి, చందు నాయక్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, జీవన్, ఉబ్బని కిషోర్, దికొండ సంతోష్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం గార్ల మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.**




**గార్ల,జూన్ 2(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, సందర్భంగా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కార్యాలయం లో జాతీయ జెండాను, ఎగరవేసిన గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని అమరుల ఆకాంక్షల ఆశయాల కోసం సకల జనులందరూ కృషి చేయాలని ఆయన కోరారు అసువులు బాసిన తెలంగాణ అమరవీరులందరికీ జోహార్లు అర్పించారు, ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, కడియం వెంకన్న, సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు తదితర సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు గ్యాలంటరీ అవార్డు

**– ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేత**



**వెంకటాపురం, జూన్ 2 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ కు గ్యాలంటరీ అవార్డు దక్కింది. పోలీస్ ఉన్నతాధికారులు గ్యాలంటరీ అవార్డుకు సిఫారసు చేయగా సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సీ.ఐ అవార్డు అందుకున్న సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిదులు,సంఘాలు,మీడియా ప్రతినిదులు,మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ వేడుకలు



**తొర్రూరు, జూన్ 2 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ధీరజ్ కుమార్ దామెర జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పన చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిలినేని ముకుందరావు,ఏజిపి లింగాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మైలపాక అశోక్ , సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న , కలువకొలను ప్రవీణ్ రాజు, వల్లపు మధుసూదన్ , పొనుగంటి ఏకాంబరం, వల్లపు ఐలోని , గంగాధర విజయ, గంపల ప్రవీణ్, గంధం గోపాల్, కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబుల్ పాల్గొన్నారు . ఈకార్యక్రమ అనంతరం తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్ ఉద్యమకారులు ప్రవీణ్ రాజును జడ్జి ధీరజ్ కుమార్, న్యాయవాదులు ఘనంగా సన్మానించి ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఆ తరువాత న్యాయవాదులు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**రాయపర్తి జూన్ 2 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంతో పాటు మండలంలోని 41 గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రవణ్ కుమార్,రాయపర్తి ఆయుర్వేద హాస్పిటల్లో డా రవీందర్,సన్నూరు ఆయుర్వేద హాస్పిటల్ లో డా ఉషారాణి,వెటర్నరీ హాస్పిటల్లో డాశృతి, అమరవీరుల స్థూపం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ రామచంద్రారెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ కూచన ప్రకాష్, ఏపీఓ కుమార్, ఆర్ ఐ చంద్రమోహన్,ప్రవీణ్,కమల్,తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రం

**– తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ**



**గార్ల,జూన్ 2(ప్రజా జ్యోతి) :** ఎందరో అమర వీరుల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విశ్వ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడం లేదని విశ్వ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పాలకుల అసమర్ధత, నిధుల దుర్వినియోగం, అవినీతి, బంధుప్రీతి, ప్రాంతీయ వివక్షత, ప్రాంతీయ నిధుల మళ్లింపు, నీళ్ల దోపిడీ తదితర అవలక్షణాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారాయని అన్నారు. అధికార పంపిణీ, నిధుల పంపిణీ అన్ని ప్రాంతాలకు సమానంగా జరగకుండా చేస్తూ ప్రాంతాల, సమూహాల, కులాల,తెగల మధ్య అసమానతలను ప్రోత్సహించడం పాలకులకు సరైనది కాదని ఆయన పాలకులను హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో అంతర్గత జల దోపిడికి, నిధుల దోపిడీకి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచిందన్నారు. ఒక్క జిల్లాకు ముగ్గురు మంత్రులను కేటాయిస్తూ కొన్ని జిల్లాలకు అసలు మంత్రులనే కేటాయించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాళోజీ మాటలను గుర్తు చేస్తూ "ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే ప్రాంతం దాటే దాకా తన్ని తరుముదాం-ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాంతంలోనే పాతర పెడదాం" అనే నినాదంతో తెలంగాణ ప్రజలు అంతర్గత దోపిడి, వివక్షతలను ఎదిరిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే అభివృద్ధిగా భావించడం వల్ల భవిష్యత్తు సమాజానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గద్దర్ అవార్డుల ఎంపిక గద్దర్ పోరాట స్ఫూర్తి కి తెలంగాణ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా నిర్వహించడాన్ని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని దీన్ని పాలకులు గుర్తించి తమ పద్ధతి మార్చుకోవాలని ఆయన యదవ పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు వజ్రం నాగేశ్వరరావు, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ సిపిఐ నాయకులు పోతుల నరసింహారావు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, దీకొండ రాము, తెలంగాణ ఉద్యమకారులు నాగాచారి, ఎస్కే జానీ, మల్లి బాబు, డి ఎస్ ఎఫ్ ఐ మాలోత్ శాంతి కుమార్ పిల్లలమర్రి వీరస్వామి, కొమ్మరాజు జగదీష్, శ్రీను, పల్లెబోయిన మోహన్ యాదవ్, వల్లపు దాసు వెంకటేశ్వర్లు, మధులకర్ శివాజీ, ఎట్టి రామ దొర, బాలాజీ నాయక్, కాముని శ్రీనివాస్, కత్తి బాలరాజు,మైస ఐలేష్, మహిషా అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ

**సిఐ నరసింహారావు**

**తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజాభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీసింగ్ తో ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో పాటు, విధుల పట్ల అంకిత భావంతో, మరింత బాధ్యతతో పని చేసి గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, రాజు, ప్రవీణ్, తాజ్, రమేష్, సాయికిరణ్, త్రివేణి, కటకం రవి, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.



## జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి): రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర





అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండా జెండా ఆవిష్కరించారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాల బస్తాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ వానకాలం సీజన్కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలానికి 3 టన్నులు జీలుగ విత్తనాలు వచ్చినట్లు తెలిపారు.30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ.4275 ఉండగా, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా, రైతు రూ. 2137 చెల్లించాలన్నారు. మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏడిఏ బాలకృష్ణ, ఏఈఓ సృజన, సొసైటీ వైస్ చైర్మన్ మొడెం శ్రీలత, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు యాదగిరి, మజీద్, బిక్షం రెడ్డి, రామ నరసమ్మ, ఈదప్ప, యాకయ్య, రవీందర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో 110వ ర్యాంకు సాధించిన కరివిరాల విద్యార్థి ప్రణీత్ రెడ్డి ...

నడిగూడెం ,జూన్ 2, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం, కరివిరాల గ్రామానికి చెందిన ఆరె. ప్రణీత్ రెడ్డి జేఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియాస్థాయి లో 110 ర్యాంకు సాధించాడు. ప్రణీత్ రెడ్డి ఇంటర్మీడియట్లో 984 మార్కులు సాధించారు. జేఈఈ మెయిన్స్లో ఆల్ ఇండియాలో 462వ, ఎప్ సెట్ లో రాష్ట్ర స్థాయి లో 41వ ర్యాంకు సాధించాడు. ప్రణీత్ ప్రాథమిక విద్య కోదాడ, ఇంటర్మీడియట్ విజయవాడలో పూర్తి చేశారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ కావాలన్నదే తన లక్ష్యమని ప్రణీత్ రెడ్డి తెలిపారు. ప్రణీత్ రెడ్డి తండ్రి అనంతగిరి మండలం పాలారం ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు.తల్లి వేంకట రమణ గృహిణి. కాగా అక్క ప్రజ్ఞ శ్రీ బిలాయ్ ఐఐటీ లో బిటెక్ కంప్యూటర్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతుంది.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో కరివిరాల గ్రామానికి పేరు తెచ్చిన ప్రణీత్ రెడ్డి ని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## జ్యేష్ట మాసం మొదటి సోమవారం

సూర్యాపేట టౌన్,జూన్ 02(ప్రజాజ్యోతి): పవిత్రమైన జ్యేష్ట మాసం లో స్థానిక విశ్వనాథ స్వామి ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి,అభిషేకము అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం గంటల వరకు నిర్వహించబడును కార్యనిర్వాహక అధికారి యం పి లక్ష్మణరావు,ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు.సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు పాల్గొన్నారు.భక్తులు శంభో శంకర మహాదేవా అంటూ అభిషేకం పూజలో పాల్గొన్నారు.ఆలయానికి ప్రతి రోజు భక్తులు వచ్చి పూజలలో పాల్గొన్నారని ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. అతి ప్రాతనమైన, మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని,మహా ఆశీస్సులు లభిస్తాయి అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు.ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.



## కాళేశ్వరం విచారణ పేరుతో కేసీఆర్ ను వేధిస్తే తిరుగుబాటు తప్పదు

తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను వేధిస్తే ప్రజల నుండి ప్రభుత్వం పై తిరుగుబాటు తప్పదని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య హెచ్చరించారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నీ పార్టీ కార్యాలయం లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను,జాతీయ జెండాను ఎగుర వేసి స్విట్లు పంపిణి చేశారు. అనంతరంపార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.కోటి ఎకరాల మాగాణి సస్యశ్యామలం చేయాలనే సంకల్పం తో కెసిఆర్ ఆసియా లోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం నిర్మించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని అన్నారు.ఈ ప్రాంత రైతంగాన్ని ఆదుకుంటే మీరు పరిపాలన చేపట్టిన పద్దెనిమిది నెలల్లో రైతుల నోట్లో మట్టికొట్టిన మీరు కెసిఆర్ కు, హరీష్ రావు కు నోటీస్ ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మండల నాయకులు మట్టిపెల్లి శ్రీశైలం యాదవ్ ,తునికి సాయిలు, దొంగరి శ్రీనివాస్,మట్టిపెల్లి వెంకట్, కడారి దాసు,మల్యాల రాములు, కొండగడుపుల నాగయ్య,గోపగాని శ్రీనివాస్,ఉప్పుల నాగమల్లు, తడకమల్ల రవి,కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, మల్లిఖార్జున్, సాయి, కొల్లూరి మహేందర్,అకారపు భాస్కర్,కోరుకొప్పుల వెంకన్న, భగవాన్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు. అంతకన్నాముందు పార్టీ కార్యాలయం లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను.. జాతీయ జెండాను ఎగురావేసి స్విట్లు పంపిణి చేయడం జరిగింది







తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన వివిధ రంగాల ప్రముఖులు

తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల ను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలు, వివిధ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దయానంద్, జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి గౌస్ పాషా,పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేష్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇన్చార్జి ఏ డి ఏ బాలకృష్ణ, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాంబాబు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, సిడిపిఓ కార్యాలయంలో శ్రీజ,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ లింగయ్య, పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఇ లింగా నాయక్,గ్రంథాలయంలో గ్రంథ పాలకులు రంగారావు,ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ నిర్మల్ కుమార్,పశు వైద్యశాలలో డాక్టర్ రవి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి గుడిపాటి నరసయ్య, బిఆర్ఎస్ కార్యాలయంలో తాటికొండ సీతయ్య, బిజెపి కార్యాలయంలో నాగరాజు ,సిపిఎం పార్టీ కార్యాలయంలో బుర్ర శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఆయా కార్యాలయాల సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ

**దేశందశాబ్దాల కాలపు కొట్లాటకు,నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు**

**తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్**

దేవరకొండ, జూన్ 02(ప్రజా జ్యోతి ) సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......దేశందశాబ్దాల కాలపు కొట్లాటకు,నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు అని అన్నారు.శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించి, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా పాలన సాగించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు.అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు.ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలీ అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్,వేముల రాజు బొడ్డుపల్లి కృష్ణ, బదేపల్లి పులిరాజ్ గౌడ్,గాజుల రాజేష్, మాకం చంద్రమౌళి, పొట్ట మధు, పాత్లవత్ లక్ష్మణ్,రమావత్ తులసిరామ్,జానీ బాబా, ఇలియాస్ పటేల్, బాబా, కడారి సైదులు,శ్రీనివాస్ రెడ్డి,.జమీర్ బాబా, పాత్లవత్ దాస్రు, చిత్రం ఏసోబు, నల్లగసు సత్యనారాయణ ,మాడెం రాములు, అఫ్రోజ్, నూతనగంటి రఘు, సత్తార్,గుండాల వెంకట్,నేనావత్ నాగార్జున, పగిడిమర్రి సతీష్, కొమ్ము ఉదయ్, పేర్ల యాదయ్య, కడారి మల్లేష్, లెండాల లక్ష్మీకాంత్, ఇటికల రాజు , జబ్బు ఉమ్మయ్య యాదవ్, బొడ్డుపల్లి ఏడుకొండలు, కడారి మల్లేష్ యాదవ్, జబ్బు యాదయ్య యాదవ్, కడారి బిక్షమయ్య యాదవ్, జక్కుల లింగం యాదవ్, కడారి గోపాల్ యాదవ్, ఉదయ్, టోంగర్ ప్రతాప్, శివ గౌడ్, గొట్టుముక్కుల శివ, మెండ అంజి యాదవ్, కడారి అచ్చయ్య యాదవ్,జబ్బు బాల శేఖర్ యాదవ్, వలముల తిరుపతయ్య యాదవ్ సంక బుడ్డి స్వామి యాదవ్, కడారి చిన్న మల్లేష్ యాదవ్, వలముల వీరేశం యాదవ్, కన్నె బోడయ్య యాదవ్, సంజీవ,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

కెసిఆర్ తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

కోదాడ టౌన్, జూన్ 2 (ప్రజా జ్యోతి): కోదాడ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, జాతీయ జెండాను ముఖ్య నాయకులు పైడిమర్రి. సత్తిబాబు, పార్టీ



జెండాను పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అనంతగిరి రోడ్డులోతెలంగాణ తల్లి, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు నివాళులు అర్పించారు. జై తెలంగాణ,జై కేసీఆర్ అంటూ బి. ఆర్. ఎస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు నీళ్ల నిధులు నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన కేసీఆర్ చావు చివరి వరకు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి అనంతరం పదేళ్ల ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మేదర లలిద, కందుల చంద్రశేఖర్, అలవాల వెంకట్, మామిడి రామారావు, కర్ల సుందర్ బాబు , గట్ల కోటేశ్వరరావు, సంగిశెట్టి గోపాల్, బత్తుల ఉపేందర్, కాసాని మల్లయ్య గౌడా షేక్ అబ్బు, ఆరీఫ్, షేక్ అలీమ్, లాజర్, బొర్రా వంశీ, బొజ్జా గోపి, నిస్సార్, కనగాల శ్రీధర్, తాజ్, జానీ ఆర్ట్స్, సోమపంగు నాగరాజు, చీమ శ్రీనివాసరావు, కర్ల నర్సయ్య , సిద్దెల రాంబాబు, కలకొండ వెంకటనారాయణ, కుడుముల సైదులు, నసిర్, మజాహార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అన్నెం వెంకట్ రెడ్డి సస్పెండ్

కోదాడ టౌన్, జూన్ 2 ( ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అన్నెం వెంకట్ రెడ్డి తండ్రి పాపిరెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతూ పార్టీని అప్రతిష్ట పాలు చేస్తున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రామలక్ష్మీపురం గ్రామంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నెం వెంకటరెడ్డి, బెల్లంకొండ బ్రహ్మం, కొప్పుల సురేందర్ రెడ్డి, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, తుపాకుల రాములు, పాముల రాజశేఖర్, శివ, అన్నెం వెంకటరెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సుదీర్ఘ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే

ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ అన్ని రంగాల్లో దూసుకుపోతున్నాం

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, జూన్ 02(ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే





అధికారిక క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం కొట్లాడి స్వరాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి, తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నామన్నారు. ఈ 16 నెలల పాలనలో రైతుల సంక్షేమానికి 50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు.సుమారు 21 వేలకోట్లపైగా రుణమాఫీ చేశామని, సన్నవడ్లకు 500 బోనస్ ఇచ్చి రైతున్నకు అండగా నిలిచామని తెలిపారు. 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఓ వైపు ఉద్యోగాల భర్తీ, మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ ద్వారా స్వయం ఉపాధికి బాటలు వేస్తూ యువత కలలను సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, స్వయం ఉపాధి శిక్షణ, అవకాశాల కల్పన ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేయిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలకు పునాదులు వేశామని గుర్తు చేశారు. సన్నబియ్యం పంపిణీ చేసి,దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ స్కీమ్లతో పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ప్రభుత్వ ఆరోగ్య, విద్యా సంస్థల బలోపేతం ద్వారా ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నామన్నారు. ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ, అన్ని రంగాల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళ్తున్న ప్రజా ప్రభుత్వాన్ని



ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణ ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## కాంగ్రెస్ పార్టీ బంజారా గ్రామ అధ్యక్షుడిగా నరేష్

నాగిరెడ్డిపేట్,జూన్02(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నరేష్ ఎన్నికైనట్లు మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులతో సమావేశం



నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగ ఓటింగ్ విధానం ద్వారా గ్రామ అధ్యక్షుడిని నియమించారు.ఈ ఓటింగ్ పద్దతిలో అత్యధిక ఓట్లతో బంజర తాండ గ్రామానికి చెందిన నరేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.అలాగే ఉపాధ్యక్షులుగా పోతుల భూమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ,కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా చొరవ చూపాలని,ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్,నాయకులు లింబ్యా నాయక్,ఏఎంసీ డైరెక్టర్ నగేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2:
కామారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా





కేంద్రంలో కామారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రం లో జాతీయ జెండా మరియు బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు

## అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2:
కామారెడ్డి అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను సోమవారం నిర్వహించారు. అమరవీరుల స్మారక స్తూపం వద్ద రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అమరులకు నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ భవనంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు వందనాన్ని స్వీకరించారు.



## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన టూరిజం చైర్మన్

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2:
కామారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కు





ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి కండువా కప్పి స్వాగతం తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండ్ల రాజు, ఐరేని సందీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, పెన్సిల్ శ్రీకాంత్, కళ్లెం సత్యం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి...

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 02 :
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం





స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. జిల్లా బాలభవన్, ఇతర డాన్స్ అకాడమీల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పేరిణి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా బాలభవన్ చిన్నారులు తల్లి భారతి వందనం గీతంపై నృత్య ప్రదర్శనతో పాటు ఆత్మ రక్షణ ఆవశ్యకతను చాటుతూ కర్రసాము విద్యను ప్రదర్శించారు. సతీష్ డ్యాన్స్ మాస్టర్ నేతృత్వంలో శివా ఆర్ట్స్ కళాకారులు పేరిణి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. సిద్దార్థ కళాక్షేత్రం విద్యార్థులు శివస్తోత్రం పై సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. శివాని నాట్యాలయం చిన్నారులు గిరిజన సంస్కృతిని చాటేలా లంబాడా నృత్యంతో తమ ప్రతిభను చాటుకున్నారు. చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్, సీ.పీ, ఇతర అధికారులు కళాకారుల వద్దకు వెళ్లి వారిని అభినందించి జ్ఞాపికలు బహూకరించారు. కాగా, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. బీసీ సంక్షేమ శాఖ, గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్యం, అగ్నిమాపక, రవాణా శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర నిఘా కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన డ్రోన్ వ్యవస్థను పరిచయం చేస్తూ ప్రయోగాత్మకంగా పనితీరును ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

#### జెడ్పీ కార్యాలయంలో పతాకావిష్కరణ గావించిన కలెక్టర్...

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

#### తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చైర్మన్ అనిల్ ఈరవత్రి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

రాజంపేట జూన్ 2 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జానకి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లికి పూలమాలలు సమర్పిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఎంపీడీవో రఘురాం,





మండల వ్యవసాయ అధికారి శృతి, ఎస్ఐ పుష్పరాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన డాక్టర్ దివ్య, రాజంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ నల్లవెల్లి అశోక్ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బెసచంద్ర, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గుర్రాల రాము, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చింతల స్వామి జాతీయ జెండాను ఎగరవేశారు. విభిన్న రాజకీయ పార్టీలు, అధికార విభాగాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనకు ముస్తాబైన సాటాపూర్ రామాలయం.

రెంజల్, జూన్ 02(ప్రజాజ్యోతి):
రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో రామాలయం మందిరంలో బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్, పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహారాజ్, సురేష్ ఆత్మారాం మహారాజ్, సీతారాం ధ్యాస్ త్యాగి మహారాజ్ ఆధ్వరంలో వేదమంత్రాల సాక్షిగా రాముయ్య తండ్రి సీతమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఎ ్ ం న ం గా నిర్వహించబడుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు. విగ్ర ప్రతిష్ఠాపన అనంతరం నాలుగు, ఐదు, ఆరు తేదీలలో విగ్రహాల ఊరేగింపు,ప్రత్యేక పూజలు, జాతర మూడు రోజులు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నప్రదం స్వీకరించి రాముల వారి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు పేర్కొన్నారు.



## ఈనెల 8 జిల్లా స్థాయి క్యారం,యోగ,చెస్, స్కిప్పింగ్ సెలక్షన్

ప్రజాజ్యోతి న్యూస్నిజామాబాదు ఆర్ సి
నిజాంబాద్ జిల్లా క్యారం చేస్తు యోగ స్కిప్పింగ్ బాల%డ% బాలురకు 8. 6.2025 నాడు సెలక్షన్ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఈ గేమ్ లో ఎవరైతే జిల్లా స్థాయి క్రీడాకారులు ఉన్నారో వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలి ఈ సెలక్షన్ అండర్ 12,14,17,19,నిర్మల ఉదయ స్కూల్ సెలెక్షన్ నిర్వహించడం జరుగుతుంది తర్వాత జరిగే వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు కాబట్టి జిల్లాలో ఉన్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలి కోరుతున్నాము అధ్యక్షులు అశోక్ గౌడ్ , ఉపాధ్యక్షులు సంజీవులు ప్రధాన కార్యదర్శి భూష మహేష్, ఉప కార్యదర్శి దత్తు, కోశాధికారి అన్వేష్ బాలు, చందు సల్లు బాయ్, ప్రేమ ఉపాధ్యాయులు కూడా తెలియజేయడం జరిగింది నంబర్ సంపాదించవలసిన నెంబర్ 9014581059, 8 9 1 9 8 3 3 8 5 1



## తెలంగాణ భవన్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పాల్గొన్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల

ప్రజాజ్యోతి న్యూస్, నిజామాబాదు రూరల్ ఆర్ సి:
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా







తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీ హరీష్ ం ా వ ు శా న న వ ం ం డ లి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇతర బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి ఆవిష్కరించిన నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించడం జరిగింది.

## కేజీబీవీ ఇంటర్మీడియట్‌కు అప్‌గ్రేడ్

### రెండు నూతన కోర్సులలో అడ్మిషన్లు

రాజంపేట జూన్ 2 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) 2025%-%26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ అయినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు. ఈ క్రమంలో ఈ ఏడాది నుండి ఫార్మా




టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ గార్మెంట్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టబోతున్నట్లు ఆమె వెల్లడించారు. ఒక్కో కోర్సులో 40 సీట్లు చొప్పున మొత్తం 80 సీట్లకు అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు, తల్లిదండ్రులు లేని బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీవాణి పిలుపునిచ్చారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 12వ తేదీలోపు కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆరవ తరగతి అడ్మిషన్లు పూర్తయ్యాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ, "విద్యార్థినులకు నాణ్యమైన విద్యతోపాటు స్వావలంబన సాధించేందుకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ఎమ్ ఎల్ ఏ భూపతి రెడ్డి మన జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 25మందికి మంజూరు

ప్రజాజ్యోతి న్యూస్నిజామాబాదు రూరల్ ఆర్ సి
సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ను%శీ%డి మ్మెల్యే భూపతి రెడ్డి సార్ ఆదేశంతో మన జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 25మందికి సుమారు 5 లక్షలు బర్ల సాయన్న కు 60000 నట్టా బక్కన్న కు 60000 జైడి నచ్చన్న కు 5000 సుంకరి సంకీర్తన కు 9500 బర్ల బక్కన్న కు 57000 వెంగల్ రావ్ కు 21000 నడిపి



శివ్వ గౌడ్ కు 43500 గంగారాం కు 17000 సుంకరి రాజయ్య కు 33000 జక్కం నాగరాజుకు 24000 కానూరు నవీన్ కు 32000 పిట్ల నర్సుకు 35500 నారెడ్ల గంగారెడ్డి కి 7000 నట్టా తీరపతి కి 24000పైడి రచనకు 15000 తోగారి అలేఖ్య కు 10000 కుంటోళ్ల గంగారాం కు 29500 తోగారి కర్రోళ్ల చిన్న చిన్నయ్య కు 16000 తెరాస బాబు కు 6000 సలీమ్ కు 12000 పడకంటి రజితకు 13000 కటకం బుదేవికి 24000 తాళ్ల గంగాధర్ కు 14000 మొన్నారి అనిల్ కు 14000 ఒడ్డెమ్ శ్యామల కు 16000 సీఎంర్స్ చెక్కు లను పంపిణి చేసిన ఎక్స్ ఇన్చార్జి సర్పంచ్ ఎక్స్ ఎంపీటీసీకాట్ పల్లి నర్సారెడ్డి ఎక్స సర్పంచ్ జక్కం బాలకిషన్ నిజామాబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి వినోద్ ఎక్స ఎంపీటీసీ గంగారెడ్డి మండల్ కాంగ్రెస్ పార్టీ కార్య దర్శి బంగ్లా వసంత్ రావ్ గన్న లక్ష్మణ్ సైకిల్ టెక్స్ అక్బర్ జీతేందర్ నాయక్ నట్టా తిరుపతి మాడవేరి శంకర్ జలాన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు .

## తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జక్రాన్ పల్లి గ్రామపంచాయతీ వద్ద కార్యక్రమం

ప్రజాజ్యోతి న్యూస్, నిజామాబాదు రూరల్ ఆర్ సి:
తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జక్రాన్ పల్లి గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి మరియు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకి పూల వేసి జై తెలంగాణ



నినాదాలు చేయడం జరిగింది తెలంగాణ ఇచ్చినటువంటి శ్రీమతి సోనియా గాంధీ గారికి తెలంగాణ ప్రజలందరూ రుణపడి ఉంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో జిపి సెక్రెటరీ గంగాధర్ గారు మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి గారు చంద్రకళ బాలకిషన్ నిజాంబాద్ రూరల్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి వినోద్ అర్గుల్ సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి మాజీ ఎంపీటీసీ 1గడ్డం గంగారెడ్డి గారు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వసంతరావు గన్న లక్ష్మణ్ మైనారిటీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నట తిరుపతి జలన్ గాంధీ మాడవేరి శంకర్ జితేందర్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారొద్దు

- సమాజసేవ బాధ్యతగా భావించాలి
- టెక్నాలజీని యువత అందిపుచ్చుకోవాలి
- డి సి పి మధుకర్ స్వామి

రాయపోల్ /దుబ్బాక : యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును పణంగా పెట్టొద్దని డీసీపీ మధుకర్ స్వామి, ప్రొఫెసర్ కే హుస్సేన్ పేర్కొన్నారు. దుబ్బాకలో తౌడ సత్యనారాయణ సారధ్యం లో అఖిలా రాజ్ పౌండేషన్ ఆవిర్భావ సభలో పాల్గొని మాట్లాడారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా మారాల్సిన అవసరం ఉందని, అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే కాలానికి అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమయాన్ని సద్వినియోగం భవిష్యత్తు నిర్మాణానికి దృష్టి పెట్టాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఆన్లైన్ అవకాశాలు ఉపయోగించుకోవాలని కోరారు. సమాజ సేవను యువత సామాజిక బాధ్యతగా భావించాలని, అప్పుడే సమాజంలో అసమానతలు తొలగిపోతాయని పేర్కొన్నారు. మారుతున్న కాలంలో మానవతా విలువలు పతనం అవుతున్నాయని, యువత పెద్దలను గౌరవించడం, గ్రామాలను ప్రేమించడం అలవర్చుకోవాలని సూచించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో దేశాల మధ్యల సరిహద్దులు చెరిగిపోయాయి అని



ప్రపంచం ఒక కు గ్రామంగా మారిన నేపథ్యంలో దానికి అనుగుణమైన జ్ఞానాన్ని యువత సంపాదించడం అలవర్చుకోవాలని కోరారు. యువత బాధ్యతగా సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని, మనిషిని మనిషి ప్రేమించగలిగినప్పుడే మానవత్వం నిలబడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను జాగ్రత్త చేయాల్సిన అవసరం స్వచ్ఛంద సంస్థలపై ఉందని, చట్టాలపై అవగాహన, మహిళల రక్షణ, ఆధునిక వ్యవసాయం లాంటి సంస్థలు దృష్టి సారించాలని కోరారు. సమాజంలో విద్య అందరికీ సమానంగా అందినప్పుడు పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందని, నిరుపేద విద్యార్థులకు విద్య అందడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అఖిలా రాజ్ ఫౌండేషన్ సమాజానికి పూర్తివంతమైన కార్యక్రమాలు నిర్వర్తించి సమాజంలో తనదైన పాత్రను పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్పై తౌడ సత్యనారాయణ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన పరిస్థితుల ప్రభావం తనపై అపారంగా ఉందని, తాను చిన్నతనంలో ఎదుర్కొన్న కష్టాలు మరెవరు ఎదురుకోవద్దని భావించి ఈ సంస్థను స్థాపించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద విద్యార్థులకు చేయూత ఇవ్వడమే ఈ సంస్థ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. సమాజంలో నిరాతనకు గురి అవుతున్న వృద్దులు, క్షణికావేశంతో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు వారిని అక్కున చేర్చుకొని ఫౌండేషన్ వారిని ఆదరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య కిరణ్ పోలీస్ ఇనిస్ట్యూట్ కరస్పాండెంట్ భాగ్య కిరణ్, వలి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్, ఓయూ నాయకులు శ్రీకాంత్, కేయూ నాయకులు శివకుమార్, వర్తక సంగం నాయకులు రాజు, నాగేందర్, మాజీ ఎంపిటిసి దేవేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మల్లయ్య, ఫౌండేషన్ నిర్వాహకులు కుంభాల రవి, రామ్ రెడ్డి, భాస్కర్, రాజు, సాయిలు, రవి, శ్రీనివాస్, నరేష్, భీమ్ రాజు, లక్ష్మణ్ కుమార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం.. పచ్చదనం

## - ఘనంగా రాగుల రాజు వేడుకలు

జగదేవపూర్: జూన్ 02(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, బిసి రత్న అవార్డు గ్రహీత రాగుల రాజు జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన కార్యక్రమంలో భాగంగా జగదేపూర్ మండల



హరితసేన ఇంచార్జ్ తిగుళ్ల బాలకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక జగదేపూర్ ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో మొక్కను నాటడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నేత కొత్త శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ సిహెచ్ రాజేశ్వరరావు హాజరయ్యారు. రాగుల రాజుకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇన్ చార్జ్ అనిల్ మొగిలి, శ్రీనివాస్ రెడ్డి, గంద్ర శ్రీ కాంత్, రంగా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలతో శాంతిభద్రతలు అదుపులో

## - సిఐ మహేందర్ రెడ్డి

జగదేవపూర్: జూన్ 02(ప్రజాజ్యోతి)
గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు



శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని సిఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయవరం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో సిసి కెమెరాలను ఎస్ఐ చంద్రమోహన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ పెద్దలను గ్రామ ప్రజలను అభినందించి. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి నేరాలు నమోదు కావడం లేదని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని తెలిపినారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలసి గ్రామంలో పోలీస్ శాఖ తరఫున ఏమైనా రక్షణ అవసరాలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు.
గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే తెలపాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు బెల్ట్ షాపులు, గుట్కాలు, ఎవరైనా అమ్మితే మరియు గ్రామంలో పేకాట ఆడితే వెంటనే 8712667100, లేద డైల్ 100 ఫోన్ చేసి సమాచారం అందిస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పావని కనకరాజు, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలం నేటి స్వతంత్ర తెలంగాణ

అందోలు, జూన్02 (ప్రజా జ్యోతి):
స్వరాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, ఉద్యమ కెరటాలైన అమరుల త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర తెలంగాణ అని ఆత్మ కమిటీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జోగిపేట డివిజన్ వ్యవసాయ కార్యాలయం వద్ద ఆత్మ కమిటీ అధ్యక్షులు తిమ్మారెడ్డి మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని అన్నారు. ఉద్యమంలో సబ్బండ వర్గాలు ఒక్కటై తెలంగాణ ఉద్యమం సలిపారని, ఎందరో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి సాధించుకున్న రాష్ట్రం గడచిన పదేళ్లలో దోచుకోబడిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగుతుందని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రత్యేక



తెలంగాణ ఏర్పాటు కలను సాకారం చేసిన సోనియమ్మ కు తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. తెలంగాణ సాధనలో ప్రాణాలు వదిలిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ అమరులకు జోహార్లు పలికిన కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకురాలు, ఎడిఎ జి రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ స్వప్న, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శ్రీకర్, నాగరాజు, లక్ష్మీకాంత్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, చిట్యాల మధు, తుడుము యాదయ్య, రొయ్యల శీను, వహీద్, ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్
- విద్యార్థుల భవితవ్యం తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది.
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్( ప్రజాజ్యోతి) 02 జూన్ :
తెలంగాణ అవతరణ దినోత్సవం లో భాగంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ రాహుల్ రాజ్ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే
విద్యార్థినులకు నోట్బుక్స్ పెన్నులు అందించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో నిలిచారని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టామని అన్నారు. జిల్లా అంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు...

## - కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్

మనోహరాబాద్, జూన్ 02 ( ప్రజా జ్యోతి)
మండలంలోని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఆయా శాఖల అధికారులు ఘనంగా నిర్వహించారు. సోమవారం, నిర్వహించిన వేడుకలు జాతీయ జెండాలతో రెపరెపలాడాయి. కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సుదీర్ఘ తెలంగాణ పోరాటం ఫలించిన తెలంగాణ అవతరణ దినోత్సవం జరుపుకోవడం ఎంత సంతోషమని ఆయన గుర్తు చేశారు. బంగారు తెలంగాణకు బాటలు వేసి యువత విద్యతో అభ్యసించి ఎదగాలని నేటి బాలల రేపటి పౌరులని తెలిపారు.



# భూ వివాదాలు లేకుండా ఉండేందుకే భూ భారతి

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కొల్చారం(ప్రజాజ్యోతి)
జూన్ 02: ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని, దీని ద్వారా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. సోమవారం మండల తహశీల్ కార్యాలయంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం భూములు (అసైండ్ )కొనుగోలు చేసి కాస్తూ చేస్తున్న వారి నుండి దరఖాస్తు లు స్వీకరిస్తామని తెలిపారు. రాష్ట్ర అవతరణ ఏర్పడిన 2014 జూన్ 2 వరకు కొనుగోలు చేసిన మొటేషన్ కానీ సాధాబైనామా దరఖాస్తులు సైతం తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారని ఇట్టి విషయం ప్రజలు అర్థం చేసుకొని భాదితులకు వివరించాల్సిన అవసరం ఉన్నదన్నారు.
సమస్యలు ఉంటే సదస్సులో పిర్యాదు చేసిన వారికీ ఎలాంటి రుసుము ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి




అవగాహన సదస్సుల గురించి వివరించారు . 2047 వరకు అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యం పెట్టుకొని ముందుకు సాగుతుందన్నారు. రెండు బృందాలుగా ఏర్పడి మండలంలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక బృందానికి తహసీల్దార్, మరో దానికి డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్ లు వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు. రైతులు భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులు సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని సూచించారు. సంబంధిత అధికారులు సదరు సమస్యను స్థాయిని బట్టి పరిశీలించి విచారణ జరిపి పరిష్కరిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతుల్లో నిర్వహించే ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 3వ తేదీన ఏటిగడ్డ మందాపూర్,తుమ్మలపల్లి ,4.న అంసానిపల్లి సేరి వరిగుంతం,5న రంగంపేట్, నాయిని జాలాల్ పూర్, 6 న రాంపూర్,వెంకటాపూర్,9 న పైతర,తుక్కాపూర్,10న సంగాయి పేట్,అప్పాజీపల్లి,11 న వరిగుంతం,పోతిరెడ్డిపల్లి ,12 న పోతాంశెట్టిపల్లి, కొంగోడ్,13న ఎనిగండ్ల, కిష్టాపూర్,16 న చిన్నఘనపూర్, కోనాపూర్,17 న కూల్చారం గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) జూన్ 2
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో బాల లక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఉమాదేవి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జ్యోతి, వివిధ పార్టీ కార్యాలయాలలో మండల అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్లు పూర్తి చేసుకుని పన్నెండవ వసంతంలోకి అడుగుపెడుతుందన్న, రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



# అంగడికిస్టాపూర్ లో భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ

## రామకోటి రామరాజు కృషి పట్టుదలను కొనియాడిన

దేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాములు గౌడ్
గజ్వేల్ జూన్ ప్రజా జ్యోతి
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలోని



శివాలయంలో సోమవారం నాడు భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాలు పంపిణీ చేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. వాటి పవిత్రత, విశిష్టత తెలియజేసి అందించారు.
ఈ సందర్భంగా ఉమామహేశ్వరదేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ మాట్లాడుతూ మా గ్రామానికి భద్రాచల దేవస్థాన తలంబ్రాలు తీసుకురావడం రామకోటి రామరాజు కృషి పట్టుదల అమోఘం అన్నారు. భద్రాచల సీతారాముల కల్యానానికి మా గ్రామస్తులు రామకోటి రామరాజు ద్వారా గోటి తలంబ్రాలు అందించడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈరోజు కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చారి, మైపాల్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి నాయకుడు కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుంది

## త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తాం

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్ధిపేట( ప్రజా జ్యోతి )
కష్టపడ్డ ప్రతి నాయకుడు కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుంది అని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్ధిపేటలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సిద్ధిపేట



స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ నాయకులు కార్యకర్తలు కలిసి ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ త్వరలోనే సిద్ధిపేటలో కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడవద్దని మీకు అండగా ఎప్పటికీ అందుబాటులో ఉంటా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చము అని అన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సిద్ధిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ అత్తు ఇమామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని అందించారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఇక ప్రజా ఉద్యమాలకు సిద్ధం

## - సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు దయానంద్ రెడ్డి

జగదేవపూర్: జూన్ 02(ప్రజాజ్యోతి)
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్



సభ్యులు దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తిగుల్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి మతోన్మాద విధానాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిచో ప్రజల పక్షాన పోరాటానికి సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం సిపిఐ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా నరసింహారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులుగా బిక్షపతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లింగం, భిక్షపతి, మల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 2 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా బోయినపల్లిలోని పోస్ట్ ఆఫీస్ వద్ద వున్నా తెలంగణా విగ్రహం వద్ద బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అద్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్ మహేశ్వర్ రెడీతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. జాతీయ జెండా ను ఎగురవేసి అమవీరులకు నివాళ్లు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గున్న పార్టీ శ్రేణులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మీనా భాస్కర్, పద్మ, శ్రీనివాస్, మధుకర్, నర్సింగ రావు, అంబికా సబితా భగ్యమ్మ స్రవంతి తదితరులు పాల్గున్నారు.

## ఘనంగా శ్రీ దేవి నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



**కంటోన్మెంట్ సికింద్రాబాద్ జూన్ 2 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు మూడవ వార్డు పరిధిలోని ముఫ్ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల తో పాటు ఉదయం హోమం, మధ్యాహన్నం అన్నదాన కార్యక్రమము సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్య క్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా పాల్గుణి ప్రత్యక పూజలు చేసారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, లోకేష్, బలరాం, మహేందర్, బాలాజీ, హరి, నరేందర్, కరుణాకర్, వంశీ, వినయ్, ప్రణయ్ బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతారం దినోత్సవం





**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ జూన్ 2 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవం సందర్భం గా బోయిన్ పల్లి ఆరోవ వార్డ్ సెంటర్ పాయింట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాల యం వద్ద బోర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిరవహించారు. ఈ సంద ర్భంగా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోలు కు నివాళులు అర్పించి,జాతీయ జెండాను పాండు యాదవ్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు, కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకా రుడు మల్లెలవిశ్వనాథ్, బిఆర్ఎస్ నాయకులు తులసి ప్రకాష్ రావు,చిన్నకృష్ణ, జయరాం, జగదీష్, మల్లేష్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్, సుందర్, సిద్ధు, మహేష్, భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి రంజిత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను బీఆర్ఎస్ విస్మరించింది





**సికింద్రాబాద్ /కంటోన్మెంట్.మార్చ్.2 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బీ అర్ ఎస్ పార్టీ కెసిఆర్ కుటుంభం ఉద్యమకారులను విష్మరించిందని వారి కుటుంబాలను నిర్లక్ష్యం చేసిందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురష్కరించు కొని జెపి యువసేన ఆధ్వర్యంలో బోయిన్పల్లి ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి జంపన ప్రతాప్ తో పాటు క్రీడాకారులు పూలమాలలు సమర్పించి జై తెలంగాణ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దశల వారీగా ఉద్యమకారులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు శరత్. రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్. గణేష్ టెంపుల్ కమిటీ సభ్యులు ముకేశ్ యాదవ్. వరప్రసాద్. స్థానికులు యాదగిరి. కరన్ సింగ్. పవన్. రాజు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏసిడిపిఓ శ్రీలక్ష్మి**



**తాండూర్ జూన్ 2 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని తాండూరు మండల పరిషత్ ఆవరణలోని ఐసిడిఎస్ ప్రధాన కార్యాలయం వద్ద తాండూరు సబ్ డివిజన్ ఏసిడిపిఓ శ్రీలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి తెలంగాణ శుభాకాంక్షలు చెప్పారు. అదేవిధంగా తాండూరు సబ్ డివిజన్ పరిధిలో గల అంగన్వాడి కేంద్రల వద్ద సంబంధిత టీచర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినట్లు చెప్పారు. ఇట్టి వేడుకలలో సూపర్ వైజర్లు సుశీల, సునీత ,జ్యోతి ,మీనాక్షి, రాణి, శిల్ప , ప్రసాద్, నవీన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్, జూన్ 2 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయినపల్లి 119డివిజన్ లో బిజెపి నాయకులు అనుగు తిరుపతి యాదవ్ ఆద్వర్యంలో 11తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకుడియు మాణిక్ రెడ్డి తోకలిసి జాతీయ జండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళ్లు అర్పించారు. అంతరం కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది యువజనులు, విధ్యార్థుల ఆత్మబలిదానాలతో రాష్ట్రం సాదించుకున్నామన్నారు.అనాటి రాష్ట్ర సాధన పోరాటంలో సుష్మా స్వరాజ్ అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో కరణ్ సింగ్, శ్రీనివాస్, రాజు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బషీరాబాద్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**జెండా ఆవిష్కరించిన ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి**







**బషీరాబాద్ జూన్ 2 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయం నందు, ఎంపీడీవో కార్యాలయం ముందు సూపరిండెంట్ విజయ్ కుమారి, ఎమ్మార్వో కార్యాలయం నందు షాహిద్ బేగం, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు ఎస్ఐ పి.శంకర్, సమైక్య భవనం నందు సంఘ అధ్యక్షురాలు, జీవన్గి, దామర్ చేడ్, మైల్వార్, నవల్గా, మంతటి, రెడ్డి ఘనపూర్, ఇందర్ చేడ్, ఎక్మాయి, నీళ్లపల్లి, జలాల్పూర్, ఇస్మాయిల్ పూర్, క్యాద్గిర, మర్పల్లి, అల్లాపూర్, భోజనాయక్ తండ, వాల్యానాయక్ తండ, పలు తండాలలో, పాఠశాలలలో ప్రధానో ఉపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ సెక్రెటరీ,పలువురు రాజకీయ నాయకులు, పంచాయతీ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారు మాట్లా డుతూ ఎంతోమంది త్యాగ ధనులు ఫలంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఇట్టి త్యాగానికి ఎందరో పోరాట యోధులు ప్రాణ త్యాగానికి ప్రతిరూపమే తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్, ఎంపీడీవో సిబ్బంది భార్గవ్, చెన్నయ్య, ఉప తాసిల్దార్ రుక్సానా బేగం, ఆర్ ఐ, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, రెవెన్యూ సిబ్బంది, ఏపీఓ పద్మారావు,పోలీస్ ఇబ్బంది రాఘవులు, ఏఎంసీ డైరెక్టర్ అనూఫ్, సత్యం సార్, మునీర్, హనుమంత, సిద్దు,రాజు కులకర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**యాలాల్ జూన్ 2 ప్రజాజ్యోతి :** యాలాల మండల వ్యాప్తంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై గిరి, వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ వెంకటస్వామి, మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఎంఈఓ రమేష్, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో పుష్పలీల, స్థానిక బిజెపి కార్యాలయ ఆవరణలో మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాలాపన అనంతరం అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులను స్మరించుకున్నారు. మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా జన్మదిన పురస్కరించుకొని మండల బిజెపి అధ్యక్షులు ఆకుల శివకుమార్ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. మండల బిజెపి నాయకులు కార్యకర్తలు వారిని ఘనంగా సన్మానించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో కార్యాలయ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు**





**తాండూర్ జూన్ 2 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని పలు కార్యాలయాల వద్ద సంబంధిత శాఖ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ తార సింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి సత్తార్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఎంపీడీవో విశ్వప్రసాద్, డీల్ పిఓ కార్యాలయం వద్ద ఇన్చార్జి డిఎల్పిఓ రతన్ సింగ్, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద యంఈఓ వెంకటయ్య గౌడ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద డి ఎ వో రవికుమార్, ఎస్టిఓ కార్యాలయం వద్ద ఎస్టిఓ వెంకటరమణ, వ్యవసాయ కార్యాలయం వద్ద యంఏవో కొమురయ్య, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఎసిడిపిఓ శ్రీలక్ష్మి, అలాగే పలు కార్యాలయం లేవద్దా సంబంధిత శాఖ అధికారులు జాతీయ జెండాను ఆవిష్క రించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కేంద్రాల వద్ద అంగన్వాడి టీచర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ

**- అమరుల స్థూపానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు**



**కొడంగల్ జూన్ 02 ప్రజా జ్యోతి :** తెలంగాణ రావాలని, మా పాలన మాకొస్తే బాగు చేసుకుంటామనే ఆకాంక్షతో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, అమరుల త్యాగాలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పీర్ మొహమ్మద్, వెంకటేష్, సిపిఐ కొడంగల్ నియోజకవర్గ నాయ కుడు సురేష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్బీ అతిథి గృహం పరి ధిలో ఏర్పాటు చేసిన అమర వీరుల స్థూపాన్నికి నివాళల ర్పించారు, ఈ సందర్భంగా గంటి సురేష్ మాట్లాడుతూ 1969లో జరిగిన ఉద్యమం ఒక ఎత్తు అయితే మలిదశ ఉద్యమం మరో ఎత్తని తెలి పారు. మళ్లీ దశ ఉద్యమంలో ఎంతో మంది పాల్గొన్నారని, విద్యార్థులు, ఉద్యోగులు అన్నీ వదులుకొని ఉద్యమించారని గుర్తు చేశారు. అమరవీరుల త్యాగం అజరామరమని కొనియాడారు. ప్రభుత్వం అమరుల త్యాగాలను గుర్తు చేసుకొని బాధ్యతగా పనిచేయాలన్నారు, అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమనేది అందరూ గుర్తుంచుకోవాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని పేర్కొన్నారు, అమరుల త్యాగ ఫలితమే మనమందరం సంతోషంగా ఉన్నామన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు ఎంతో కృషి చేశారని వారిని కొనియాడారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి అండగా నిలువాలన్నారు, అమరవీరుల స్థూపానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మబలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించారన్నారు, ఈ కార్యక్రమంలో అనంతయ్య, యాదయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ మరియు ముఖ్య నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను ????ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం మియాపూర్లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఆవరణలో శేరిలింగంపల్లి శాసనస భ్యులు, పీఏసీ చైర్మెన్ అరేఖపూడి గాంధీ ఆధ్వర్యంలో తదితర కార్పొరేటర్లతో ముఖ్య నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శేరిలింగంపల్లి డివిజన్లోని సురభి కాలనీలోని రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటు వంటి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ వారి ఆహ్వానానికి ఆరంభ టౌన్షిప్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొ రేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకోసం భావజాలవ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సకలజనులకు బోధించి., పోరాటంలో సబ్బండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సందర్భాలని రాగం నాగేందర్ యాదవ్ గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కొండల్ రెడ్డి, కే రాంచందర్, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సుధారాణి, సబియా, తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**- ఉద్యమ కారుల త్యాగ ఫలితమే మన తెలంగాణ - మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**





**పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** తొలి దశ, మలిదశ ఉద్యమకారుల త్యాగం, కేసిఆర్ పోరాట ఫలితంగా తెలంగాణ సాధించామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో జాతీయ జెండాను పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన వారినీ, ఆత్మ బలిదానాల చేసిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో కేసిఆర్ సారధ్యంలో ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ వచ్చాడో, కేసిఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ సాధించుకొని కేసిఆర్ నాయకత్వంలో పది సంవత్సరాలుఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల, జూన్ 2,(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని



కోరారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాంజలితో నివాళులు ఘటించారు.

## జాబితపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

జగిత్యాల రూరల్,జూన్02, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లాలోని జాబితపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ తెలంగాణ ఆవిర్భావ



దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ తల్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండలోజి శ్రీధర్ రాజా సాగర్ రాజు,శ్రీనివాస్, గణేష్,సుధాకర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ

మెట్ పల్లి ప్రతి నిధి, జూన్ 2, ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది.



అనంతరం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఇందులో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందరికి నూతన ఆప్రాన్ లను పంపిణీ చేసి అలాగే మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు అందరితో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేసి కమిషనర్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికా విజయానికి ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొడిమ్యాల,జూన్ 02,(ప్రజాజ్యోతి):





తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ స్వరూప,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ జ్యోతి,పోలీస్ స్టేషన్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో,పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఏఈఓ గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: జూన్. 2(ప్రజా జ్యోతి)

కొనరావుపేట ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దండు మైపాల్ ను ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా కొలకని నాగరాజు ప్రధాన కార్యదర్శి రాస రవీందర్ రెడ్డి కార్యదర్శిగా దూర్ల నారాయణ కోశాధికారి మందల సంజీవ్ పాక మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



## ఘనంగా ఇందిరా భవన్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- జాతీయ జెండాను ఎగరవేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్
- దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది
- భూ భారతి భూ సమస్యల పరిష్కారానికి మార్గం
- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల్ టౌన్,జూన్ 2, (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యకులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు.తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.అనంతరం మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ రెండు దశలు అధికారం. చేపట్టినా ఆకాంక్షలు నెరవేర్చకపోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 లకే వంట గ్యాస్ సిలిందర్, రైతు రుణ మాఫీ, మహిళా సాధికారికత కోసం ఉచిత వడ్డీ, సన్నరకాలకు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు.బీఆర్ఎస్ పాలనలో దశాబ్ద కాలంగా కలగా మారిన రేషన్ కార్డు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డు జారీ చేస్తున్నాం.గతంలో దొడ్డు రకం బియ్యం స్థానంలో సన్న రకాల బియ్యం అందజేస్తుండడంతో ప్రజలు పూర్తి గా సద్వినియోగం చేసుకుంటున్నారు.ధరణి భూ సమస్యల సృష్టికి మూలం అయితే.భూ భారతి భూ సమస్యల పరిష్కారానికి మార్గం.గ్రామాల్లోనే ఎక్కడిక్కడ సమస్యలు పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తుండడం తెలంగాణ రాష్ట్ర పట్టుదలకు నిదర్శనం.

ధరణి లో పొరపాట్లు జరిగితే సవరించే అవకాశం లేదు.భూ భారతి లో సమస్యలు పరిష్కరించేలా సవరణ చేపట్టే అవకాశం తో పాటు రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తున్నాం.ఈ ఏడాది రబీ లో 4.60 లక్షల వరిధన్యం సేకరించినం.ఎస్ ఆర్ ఎస్ పి కాల్వలో కలుపు మొక్కలు, పూడిక చేరి చివరి పొలాలకు నీరు చేరక పోవడం తో విద్యుత్ వినియోగం పెరిగి భారంగా మారింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా కాలువల మరమత్ పనులు చేపట్టేలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు.తక్షణమే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టేలా చర్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అమలు చేసేలా చర్యలు చేపడుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

## బిజెపి నేత మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...

కరీంనగర్ బ్యూరో, జూన్ 02, (ప్రజాజ్యోతి)



కరీంనగర్ పట్టణం తొమ్మిదవ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ మాతృమూర్తి మాసం కమల రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , రాపర్తి ప్రసాద్ , కొట్టే మురళీకృష్ణ , కోడూరి మహేందర్ గౌడ్ తదితర బిజెపి నాయకులు మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కీ. శే. మాసం కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## బేగంపేటలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

### - కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

రామగిరి, జూన్ 2 (ప్రజాజ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బేగంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ వేడుకలు జెండా ఆవిష్కరణతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అమరుల త్యాగాల ఫలితం. యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ధైర్యవంతమైన నిర్ణయం, మాజీ మంత్రి శ్రీధర్ బాబు పదవుల త్యాగం వల్లే తెలంగాణ సాధ్యమైంది" అని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో తొలిపది సంవత్సరాలు తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని విమర్శించిన ఆయన, "ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాష్ట్ర పునర్నిర్మాణానికి బాట పడుతోంది. సామాజిక తెలంగాణ దిశగా కొత్త ప్రారంభం ఇది" అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు త్యాగానికి ఉదాహరణగా మలిదశ ఉద్యమంలో మంత్రి పదవులకు రాజీనామా చేయడాన్ని గుర్తు చేసిన దాసరి శివ, "ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే నేడు మంథని



నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, సీనియర్ నాయకులు మాతంగి కుమార్ (కుమార్ ఆర్ట్స్), దుర్గి కొమురయ్య, ఇల్లందుల కరుణాకర్, కెక్కర్ల శ్రీనివాస్ (బాలసాయి ట్రేడర్) బర్పటి మల్లయ్య, ఇల్లందుల సతీష్ (కంగన్ హాల్), వెంకటేష్, బాణాల వీరాచారి, గోవిందుల కొమురయ్య, కోంద్ర సారయ్య, నాంపల్లి తిరుపతి, రేగళ్ల భరత్, అంకతి కుమార్, బర్పటి కొమురయ్య, బొంతల రవి, బుర్ర సారయ్య, నాంపల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రామగిరిలో రెవెన్యూ సదస్సులు

### - భూ సమస్యల పరిష్కారామే లక్ష్యం
### - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : తహశీల్దార్ పి.సుమన్

రామగిరి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో నేటి (జూన్ 2) నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ఈ సదస్సుల ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలకు పరిష్కారం కనుగొనడమే లక్ష్యంగా అధికారులు ముందడుగు వేశారు. ఈ సమావేశాల్లో భూముల పట్టాలు, హక్కుల రికార్డుల స్పష్టత, వారసత్వ హక్కుల గుర్తింపు, భూ లావాదేవీల నమోదు వంటి అంశాలపై దరఖాస్తులు స్వీకరించి, పరిశీలన అనంతరం తక్షణ నిర్ణయాలు తీసుకుంటారు. ప్రజలు నేరుగా రెవెన్యూ అధికారులకు తమ సమస్యలను గ్రామంలోనే వివరించే అవకాశం పొందడంతో పారదర్శకతకు మార్గం ఏర్పడుతోంది. అధికారుల ప్రకారం, ఈ సదస్సులు జూన్ 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి. రామగిరి మండలంలోని రైతులు, భూ హక్కుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని తహశీల్దార్ పి.సుమన్ కోరుతున్నారు.

రెవెన్యూ సదస్సుల గ్రామాల వారీ షెడ్యూల్:

| తేది | రెవెన్యూ గ్రామం | గ్రామ పంచాయతీ |
| --- | --- | --- |
| 03.06.2025 | లొంకకేశరం | లొంకకేశరా |
| 04.06.2025 | కల్వచెర్ల | కల్వచెర్ల |
| 05.06.2025 | లద్నాపూర్ | లద్నాపూర్ |
| 06.06.2025 | పన్నూరు | పన్నూరు |
| 09.06.2025 | బేగంపేట్ | బేగంపేట్ |
| 10.06.2025 | ఆదివారంపేట్ | ఆదివారంపేట్ |
| 11.06.2025 | ముస్త్యాల | ముస్త్యాల |
| 12.06.2025 | సుందిల్లా | సుందిల్లా |
| 13.06.2025 | రత్నాపూర్, మెడిపల్లి | రత్నాపూర్ |
| 16.06.2025 | వెల్గలపాడ్ | బేగంపేట్ |
| 17.06.2025 | జల్లారం, ఉప్పర్లకేశరం | జల్లారం |
| 18.06.2025 | రాజాపూర్, బుధవారంపేట్ | రాజాపూర్ |
| 18.06.2025 | రామయ్యపల్లి | రామయ్యపల్లి |

## రామగిరిలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి) :

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ధనిక రాష్ట్రంగా వచ్చిన తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత టీఆర్ఎస్, కాంగ్రెస్‌దే" అని విమర్శించారు. నెరవేర్చలేని హామీలతో ప్రజలను మభ్యపెట్టవద్దని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ వేడుకల్లో బీజేపీ నేతలు నాంసాని మహేష్ ,ఈగ శ్రీనివాస్, కొత్త కమలాకర్, మైదం సందీప్, చిదురాల శివ, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

చొప్పదండి, జూన్ 2 ( ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్టీ నష్టపోతుందని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అమరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో మార్కెట్ లో జాతీయ జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ,పలువురు ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

చొప్పదండి, జూన్ 2 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రత్యేక కార్యక్రమం పురస్కరించుకొని ప్రతిజ్ఞ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో తడి చెత్త పొడి చెత్త తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ మహేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుంటిస్వరూప, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్లా శ్రవణ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు యూనియన్ ఐడి కార్డులు అందజేత

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఐ ఎన్ టీ యు సి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన యూనియన్ గుర్తింపు కార్డులను పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో సోమవారం అందచేయడం జరిగింది.

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు



ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఆటో డ్రైవర్లు నగర పోలీసులకు సహకరించాలని పార్కింగ్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆటో డ్రైవర్లు ఐక్యత , భద్రత కల్పించడంలో ముందుండాలని ఐఎన్టీయూసీ ద్వారా ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం గర్వకారణం అని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి సిద్దల నగేష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మధు గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు గయాజ్ పాషా, మెహారాజుద్దీన్, నగర ప్రధాన కార్యదర్శి ఏ ప్రభాకర్ , నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు, రఘునాధపాలెం మండల అధ్యక్షులు బానోత్ రమేష్ నాయక్, కామేపల్లి మండల అధ్యక్షులు వేణు గౌడ్, బోనకల్లు మండల అధ్యక్షుడు రాజేష్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి వేణు , మౌలాలి, లక్ష్మయ్య, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ సంబరాల్లో సత్తా చాటిన బొమ్మనపల్లి విద్యార్థులు

## విద్యార్థులకు ప్రశంసలు కురిపించిన మంత్రి తుమ్మల

టేకులపల్లి,జూన్02,ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను వివరిస్తూ బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరోసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రగతి మైదానంలో ప్రదర్శించిన సాంస్కృతి




కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే కూనవేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు,జిల్లా విద్యాశాఖ అధికారులను ముఖ్య అతిథులుగా పాల్గొని సంస్కృతి కార్యక్రమాన్ని శ్రద్ధగా వీక్షించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులను వారు అభినందించారు. రిటైరయ్యాక కూడా వేసవి సెలవు రోజుల్లో విద్యార్థులను సన్నద్ధం చేసి ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో దాగి వున్న కళా నైపుణ్యం ను చాటి చెప్పడం లో పి ఎస్ హెచ్ ఎం, ఏం.జ్యోతి రాణి కీలక పాత్ర పోషించారు.మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ వెరీగుడ్ ఫెర్ఫార్మెన్స్ అనీ కితాబు ఇచ్చారు. ఈ

ప్రదర్శన తర్వాత విద్యార్థులకు,టీచర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా ప్రశంస పత్రాలు,మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పి ఎస్ హెచ్ ఎం స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ఫ్లాక్ లీడర్ ఏం.జ్యోతి రాణి,ఇన్చార్జి హెచ్ఎం జర్పులపద్మ ,నీరజా శారోన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలి

ఇల్లందు, జూన్ 2, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి కోరారు. సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది వీరులు ప్రాణ త్యాగం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో న్యాయవాదుల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అంతకుముందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇందిరా, సీనియర్, జూనియర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గుమస్తాలు పాల్గొన్నారు.





# నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి.

## సోమనాథ్ సిఫారసులను అమలు చేయాలి.

సత్తుపల్లి జూన్2(ప్రజా జ్యోతి).

నూతన వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని వ్యవసాయ రంగంలో సోమనాథ్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, గిట్టుబాటు ధరలను పార్లమెంట్ మొత్తం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతన్న ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుకలకుంట రవి రైతు అన్నలకు మంగళవారం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సత్యంపేట గ్రామంలో కొరసన్న నగర్ లో జరిగిన మండల మహాసభ మండల అధ్యక్షుడు కందిమల్ల నాగ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సభలో వారు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రావడానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇవ్వడమే కాకుండా, స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకులో వేస్తానని మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు అన్యాయం చేశారని.. ఢిల్లీ కేంద్రంగా 13 నెలలు ఐక్య రైతు ఉద్యమం కొనసాగింది. 750 మంది రైతుల ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేసుకున్నారు. చివరికి రైతాంగనికి క్షమాపణ చెప్పి 3 నల్ల చట్టాలు ప్రకటించారు.. కానీ మరో విధంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని నిర్మించి చట్టం చేయడానికి ప్రయత్నిస్తూ రాన్ని ఇది మూడు




రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు భిన్నం కాదని,రైతుల్ని అప్పుల భారం పెంచే విధంగా ఉపయోగప డుతుందని ఉందని దీని వెంటనే ఉపసహరించు కోవాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీల, గిరిజన గిరిజన ఇతరులపై పెట్టిన కేసులోప సవరించుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జా లో ఉన్న గిరిజన లకు,గిపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంట శ్రీనివాస్,అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి ఓగ్గు నాగిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా సున్నం రాజారావు, ఉపాధ్యక్షుడిగా బొజ్జ విశ్వనాథం, కార్యదర్శిగా కొరస వెంకటేష్, సహాయ కార్యదర్శిగా తాటి రాజు, కోశాధికారిగా నడకుదురు భాస్కరరావు తో పాటు మరో పదిమందిని ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంపకేశ్వరరావు, గుండు పోలయ్య, జువ్వాజి చిన్నబద్రం, తాటి ముత్యాలు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# బడి బాటలో టీఎస్ యుటీఫ్ సంఘం ఉపాధ్యాయులు

**పల్లెల్లో పర్యటిస్తున్న ఉపాధ్యాయులు**
**పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు కృషి**
**తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు**
**స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం**
**ఫీజు భారం నుంచి ఉపశమనం పొందుదాం.!**

టేకులపల్లి,జూన్02,ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం టేకులపల్లి ఎక్స్ రోడ్ నందు ప్రచార వాహనంతో ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు
మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని వారు తెలిపారు. సుశిక్షి తులైన అర్హత,అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని వారు అన్నారు. డిజిటల్ క్లాసులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, బట్టలు, నోట్ బుక్స్ ప్రభుత్వమే, పంపిణిచేస్తుందని వారు తెలిపారు. మధ్యాహ్నం భోజనం కూడా లభిస్తుందని కావున తల్లిదండ్రులు మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మీ



పిల్లలను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా వారికి అర్థమయ్యే విధంగా పాఠ్యాలను బోధిస్తుంటారు అని వారు తెలిపారు. వేలకు వేలు డబ్బులు ప్రైవేటు పాఠశాలల్లో పోసి విద్యార్థుల జైలు జీవితంలా గడుపుతారని వారు తెలిపారు. ఉన్నతాధికారులుగా ఉన్నటువంటి వారు, ఉపాధ్యాయులుగా ఉన్నవారు పాఠశాలలో చదివి ఉపాధ్యాయులుగా, డాక్టర్లుగా, పోలీస్ అధికారులుగా , ఆర్మీ సోల్జర్ గా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దిన ఘనత ప్రభుత్వ పాఠశాలలకే ఉందని వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో మీ ఇబ్బందులను అర్థం చేసుకోకుండా మీ పిల్లల స్కూల్ ఫీజులు ఆగడంతో వారిని పరీక్షల సమయంలో ఇబ్బంది పెడుతూ మనోవేదనకు గురి చేస్తారని వారు తెలిపారు. ఇప్పటికైనా అర్థం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు తల్లిదండ్రులను కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనేది ఉ పాధ్యాయుల హక్కులకే కాకుండా ప్రభుత్వ పాఠశాల సంక్షేమానికి కూడా పనిచేస్తుందని, తల్లిదండ్రులు, మేధావులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కోసం కృషి చేయాలని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు, చదువుకున్న విద్యార్థులు మేధావులు కృషి చేయాలని వారు అన్నారు. మండలంలో పల్లెల్లో తిరుగుతూ ప్రచార రథంతో అందరికీ అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థుల నమోదు పక్రియను ఒక క్యాంపెయిన్ గా చేసుకుని వేసవిసెలవు లో మే25నుండి జూన్ 5వ తేదీ వరకు స్వచ్ఛందంగా ఉపాధ్యాయులు అందరూ ఈ క్యాంపెన్లో భాగ్య స్వాములవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఈ హత్తి రామ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మాన్సింగ్, ధరావత్ హరి, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో ఎస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## టీఎన్జీవోఎస్ యూనియన్ కార్యవర్గం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా



టీఎన్జీవోఎస్ యూనియన్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యములో

సోమవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సాధనలు, సమస్యలు మరియు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్రను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోగులు చేసిన త్యాగాలు మరియు పోరాటాలు గుర్తుచేస్తూ, టీఎన్జీవోఎస్ యూనియన్ తరుపున ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గుంటుపల్లి ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ డి.ఏలు ,పెండింగ్ బిల్స్ క్లియర్ చేయడం, పిఆర్సి అమలు, పదోన్నతులు, పని వాతావరణంలో మెరుగుదల, ఉద్యోగులకు ఆరోగ్య పథకం అమలు ఉద్యోగుల సంక్షేమానికి కీలకమని టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గుంటుపల్లి ఈ సందర్భంగా పేర్కొన్నారు. టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు అనన్యమైన కృషి చేస్తున్నారని, సేవలు రాష్ట్ర ప్రగతికి ఒక బలమైన స్తంభంగా నిలుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కృషి చేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, సంక్షేమానికి మరింత కట్టుబడి ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేయడంలో ఉద్యోగులు తమ వంతు కృషి కొనసాగిస్తారని యూనియన్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ వలపు వెంకన్న, అసోషియట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగర కార్యవర్గసభ్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు, వివిధ ఫోరమ్ కార్యవర్గ సభ్యులు ,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనము గా జరుపుకున్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మరియు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు, అనంతరం మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు క్యాంపు కార్యాలయాలలో జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు , డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి, వందలాది మంది త్యాగాలకు ప్రాణం పోసి తెలంగాణ తల్లి సంకెళ్లను తెంచిన అమ్మ సోనియమ్మకు మల్లోకసరి యావత్తు తెలంగాణ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాభినందనలు తెలియజేశారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నామనిఅన్నారు. ప్రత్యేకంగా స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించి, అమరులైన ఖమ్మం ముద్దుబిడ్డలు జర్పుల సురేష్, యనమందల వేణుగోపాల్, వెంపటి రామకృష్ణ, రావు సుధాకర్ రెడ్డి, మీన వేణు, కళాప్రకాష్ కుమార్ జైన్, అన్నాబత్తుల రవీంద్రనాథ్, ఎస్కే మహమూద్ పాషా లకు జోహారులు అర్పించారు. ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం సోమవారం అన్ని రంగాల్లో దశ దిశల వెలుగులు విరజిమ్ముతుందనీ అన్నారు. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని చెప్పుకునేందుకు గర్వపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ, అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమయ్యామని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని, భారతదేశంలోనే, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ %–% 2047 విజన్లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రాడెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్సోషల్జస్టిస్పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం ఏం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్తు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది.రాష్ట్ర ఆవిర్భావం నాటికి మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులమయంగా చేసినా, చెప్పిన మాటకు కట్టుబడే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. మహిళలకు సాధికారత కల్పిస్తూ, రైతన్నలకు పెద్దపీట వేస్తూ, యువతలో భరోసా కల్పిస్తోంది. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే అందరి మన్ననలు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తోంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో మహిళా సాధికారితకు పెద్దపీట వేసింది. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే మహాలక్ష్మి పథకాలను ప్రారంభించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో సగటున రోజుకు 35 లక్షల మంది ఆడబిడ్డలకు లబ్ధి కలుగుతోంది. మహిళల పేరిట ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తో 50 లక్షలకుపైగా కుటుంబాలకు, రూ.500 గ్యాస్ సబ్సిడీతో 40 లక్షలకుపైగా కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోంది. ఆరోగ్యశ్రీ బీమాను రూ.10 లక్షలకు పెంచడంతో పేదల్లో ఆరోగ్య భద్రత ఏర్పడింది. మహిళల పేరిట 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, 40 లక్షలకు పైగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రైతు కుటుంబాల్లో ఆనందం ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని కోటిమంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే బృహత్కరమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుచేస్తోంది. రైతుల సంతోషంతోనే సమాజం సస్యశ్యామలంగా ఉంటుందని విశ్వసించే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు రూ.21 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేయడంతో 25 లక్షలకుపైగా రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చింది. స్వయం ఉపాధి కోసం 'రాజీవ్ యువ వికాస్' ద్వారా 5 లక్షల మందికి ఆర్థిక సాయం చేసే ప్రక్రియ ప్రారంభించింది. యూపీఏ కూటమిలో, కాంగ్రెస్ పార్టీలో అక్కడక్కడా మిశ్రమ స్పందనలు రావడంతో రాజకీయంగా పార్టీకి కొంతనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిసినా.. ఏమాత్రం బెదరక సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నారు. దీంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ చారిత్రాత్మకమైన ఘటన ఆవిష్కారమైంది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, టి పి సి సి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, షేక్ బేగం నాగులమీరా,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు హారిక నాయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీకుమార్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓ బి సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, అబ్బాస్ భేగ్, కమతం రామకృష్ణ, ఏలూరి రవికుమార్, జహీర్ భాయ్,గడ్డికొప్పుల ఆనందరావు,నాగటి చంద్రం, జగదీశ్, రజి భాయ్, అల్లే సాయికిరణ్, బోడా శ్రావణ్, పర్వత శ్రీనివాస్, బీరెడ్డి రమేష్, గద్దం వెంకటయ్య, బండి నాగేశ్వరరావు, సాదే శంకర్,యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని, కంపాటి వెంకన్న, సీతారాములు, సైదులు నాయక్, పాండు రంగాచారి, బిక్షపతి రాథోడ్,యూసఫ్, దనాల రమణ, గోపాల్,మహమూద్,వాసిం భాయ్, కె నారాయణ, విజయ్ కుమార్, భానోత్ పూజ,నల్లమాస సుగుణ,ఊరుకొండ చంద్రిక,కొత్తపల్లి పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లందు, జూన్ 2, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ చింత శ్రీకాంత్, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి ఎన్. చంద్రభాను, పోలీస్ స్టేషన్ లో సీఐ బత్తుల సత్యనారాయణ లు జెండాలను ఆవిష్కరించారు.





## ఎందరో మహనీయుల పోరాటాల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**- జిల్లా ప్రజలకు, పోలీసులకు, రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, అభివృద్ధి చెందడంలో రాష్ట్రం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి



జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2014, జూన్ 2 న, అధికారికంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేటితో పదకొండు సం.రాలు పూర్తిచేసుకుందన్నారు. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్నదే తెలంగాణ రాష్ట్రమని, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేయాలని సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో పోలీసులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని కోరారు. అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర జాతీయ స్థాయిలో వనపర్తి జిల్లాకు ఇంకా మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా, సేవా పతకాలు అందుకున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, సిసిఎస్ సీఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌పై లేనిపోని విమర్శలు

### దేశభద్రతపై బిజెపి తీరు దారుణం
### మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వాన్ని పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు- దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దేశంలో ఇటు-వంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోం అంటూ హెచ్చరించారు. తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు. వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదఅని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

## విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

### అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు

కరీంనగర్,జూన్2(ప్రజాజ్యోతి): విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తెల్సుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా

# వేడుకలు

**మొదటిపేజీ తరువాయి..**

సంఘటనల్లో ఒకటన్నారు. న్యూజిలాండ్ ప్రభుత్వం ప్రవాస తెలంగాణ వాసులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తోందని, వేడుకల నిర్వహణకు అనుమతులు ఇచ్చి సహకరిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణదినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్‌పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ-, 11 మంది కి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్ కు కాళోజీ పురస్కారం అందించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.





## అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో రేవంత్ అగ్రగామి

**మొదటిపేజీ తరువాయి..**

వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

**మొదటిపేజీ తరువాయి..**

చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ- అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు. అంతేకాక, హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సె-టైర్లు వేస్తూ - 'నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరపున పోటీ- చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి..**

జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.



## నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా

**మొదటిపేజీ తరువాయి..**

అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేయడానికి కఇఊఃఁూకు సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు- చేయడానికి సమయం కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ-ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మారుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ-ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం కఇఊఃఁూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు. నీట్ పీజీ 2025 పరీక్ష భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్. ఈ పరీక్షను 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు రాయనున్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967